నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 01-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 154 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# నాకొక తిక్కుంది?

# దానికి లెక్కలేకనే దారి తప్పింది!!

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive




## పవన్ రాజకీయం సుడిగుండమైంది!

- తిరుమలలో అపచారం జరిగిందని విజయవాడలో దుర్గమ్మ మెట్లు కడిగాడు.
- వరద బాధితుల సహాయమప్పుడు ఇబ్బంది కలిగిందా?.. ఇప్పుడు జనాలను రెచ్చగొట్టడం సరైందా?
- తాను పసుపు దుస్తులు, పాదరక్షలు వేసుకొని ప్రాయశ్చిత్త దీక్షకు కొత్త అర్థం చెప్పాడు.
- దాసరి గారు అందుకే అన్నారు..పిచ్చోడి చేతిలో రాయి సినిమా తీశారు.




- రాజకీయం లోతు తెలియక ముందే ఆట ఆగిపోనుంది.
- ఒకసారి నాకు కులం లేదంటాడు.మరోసారి
- కుల రాజకీయం చేయడం తప్పదంటాడు.
- తాను బాప్టిజం స్వీకరించానంటాడు?
- చెగువేరా లాంటి తిరుగుబాటు నాయకుడు ఆదర్శమంటాడు.
- తన తండ్రి మంగళహారతితో సిగరెట్ వెలిగించుకునే వారంటాడు.
- మా ఇంట్లో నిత్యం రామనామ జపం ఉంటుందంటాడు.
- అందరి ఆహారపు అలవాట్లను గౌరవిస్తా అంటాడు.
- బీఫ్ తినాల్సివస్తే తింటానంటాడు.
- ముస్లింల సంప్రదాయం గౌరవిస్తానంటాడు.
- ఇప్పుడు హిందువుల జోలికొస్తే తాట తీస్తానంటాడు.
- తప్పు చేసిన వాళ్లు ప్రాయశ్చిత్తం గురించి చెప్పాలి.
- ప్రతిసారి పలుచన కావడం తప్ప చేసిందేముంది?
- పూటకో మాట...నోటి నిండా తీట!
- చెగువేరాను ఎటు పంపించారు?
- మహాత్మా బాపులే ఆశయాలు ఏమయ్యాయి!
- భగత్ సింగ్ త్యాగం ఏమైంది?
- సనాతన ధర్మం అంటే ఏమిటో తెలుసా?
- హిందువుల మనోభావాలా...దానికి అర్థం తెలుసా?
- రాజ్యాంగ బద్ద పదవిలో వుంటూ తిక్క మాటలా!
- అధికారంలో వున్నవారు ఆరోపణలా చేసేది!
- నిజాలు నిగ్గు తేల్చక ఏం చేస్తున్నారు?
- పవన్ హడావుడి పాత చింతకాయ తొక్కు!

హైదరాబాద్,నేటిధాత్రి:

ఒక అబద్దం వెయ్యి అబద్దాలును మోసుకొస్తుంది. సినిమా నటులు సినిమాలు చేసినప్పుడు ఎన్ని మాట్లాడినా చెల్లుతుంది. కాని ఒక్కసారి రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఏది మాట్లాడినా ఆచి తూచి మాట్లాడాలి. ప్రతి మాటకు ఒక అర్థం వుండేలా చూసుకోవాలి. అర్థం పర్థం లేని మాటలు ఎల్ల కాలం చెల్లవని తెలుసుకోవాలి. కాని తనపై ప్రజలకు పెరిగిన నమ్మకమో, అదృష్టమో కాని ఒక్కసారి నాలుగు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఒక దశలో పవన్ సినిమాలకు కూడా పనికి రారు అనుకున్నారు. వరసగా పది సినిమాలు నడవకపోయినా, స్టార్ డమ్ నిలుపుకున్నారు. అలాగని ఆయన చేసిన పాతిక సినిమాలలో వండర్ క్రియేట్ చేసినవి ఏమీ లేదు. రికార్డులు బద్దలు కొట్టినవి లేవు. కాని యువతలో పెద్ద ఫాలోయింగ్ ఏర్పండి. అది ప్రజా రాజ్యం పార్టీ తర్వాత మరింత పెరిగింది. ప్రజా రాజ్యం పార్టీ పెట్టిన చిరంజీవి రాజకీయ గ్రాఫ్ పడిపోయింది. కాని జనసేన ఏర్పాటు తర్వాత మెల్లిమెల్లిగా అటు సినిమాల్లోనైనా, ఇటు రాజకీయాల్లోనైనా ఆయనపై కొంత నమ్మకాలు పెరిగాయి. దాదాపు పదిహేను సంవత్సరాల పాటు పెంచుకున్న నమ్మకం ఒక్కసారిగా కోల్పోయాడు. అడపా దడపా తన నిర్ణయాలు ఎలా వున్నా, ప్రజలు ఎన్నికల సమయాల్లో ఆదరించకపోయినా సినీ నటుడు కావడం వల్ల క్రేజ్ అలాగే వుండిపోయింది. కాకపోతే పవన్‌ను రాజకీయ పార్టీలు పెద్దగా సీరియస్‌గా తీసుకోలేదు. 2014 ఎన్నికల్లో పవన్ పోటీ చేయలేదు. ఆయన పార్టీ పేరు మీద ఎవరినీ పోటీకి నిలపలేదు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఘోరంగా బోల్తాపడ్డారు. కనీసం ఆయన కూడా గెలవలేకపోయారు. అన్న చిరంజీవి రెండు చోట్ల పోటి చేసి ఒక్క చోట తిరుపతిలో గెలిచారు. కాని పవన్ ఒక్క చోట కూడా గెలవలేదు. కాని ఆయన రాజకీయం అప్పటినుంచి మొదలైందని అన్నట్లుగానే వున్నారు. రాజకీయాల నుంచి పారిపోతారనుకుంటే నిలబడ్డారన్న నమ్మకంతో ప్రజలు గత ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిపించారు. దాంతో పవన్ తనమీద తనకు మరింత నమ్మకం పెంచుకున్నారు. ఆ నమ్మకం అతి విశ్వాసమైపోయింది. అతిని మరింత పెంచుకున్నట్లైంది. సినిమా నటుడుగా వున్నా, రాజకీయాల్లో పెద్దగా ప్రాధన్యత లేనప్పుడు పవన్ రకరకాల మాటలు మాట్లాడారు. అది ఇప్పుడు పెద్ద కుంపటైపోయింది. తిరుపతి లడ్డూ వివాదంలో పవన్ చేసిన హంగామాతో ఆయనపై పెద్దఎత్తున ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. మేధావులు కూడా ఆయనను ఎవరూ సమర్థించలేకపోయారు.

ఒకప్పుడు పవన్‌ను గమనించిన వారికి, ఇప్పుడు అదే పవన్‌ను గమనిస్తున్న వారికి ఆశ్చర్యవేస్తోంది. ఆయన ఆనాడు ఎన్ని మాట్లాడినా మతం రంగు పులుముకోకపోవడం వల్ల అవి పెద్దగా బైటకు రాలేదు. కాని ఇప్పుడు ఆయన తన అసలు స్వరూపం ఇదే అని చూపించారు. ముందు విద్యార్థి దశ గురించి మాట్లాడుకుంటే తనకు చిన్ననాటి నుంచి చదువు మీద సరైన శ్రద్ద లేదని చెప్పాడు. ఇంత వరకు బాగానే వుంది. కాని తనకు కావాల్సిన ఇంగ్లీష్‌ను గురువులు బోధించలేకపోయారన్నారు. అందరూ ఉలిక్కిపడ్డారు. తనకు కావాల్సిన ఇంగ్లీష్‌ను గురువులు నేర్పించలేకపోవడం ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. ఇక తర్వాత ఒక సారి తాను ఎంబిబిఎస్ చేయాలనుకున్నానని అని చెప్పాడు. బైపిసి తీసుకోవాలనుకున్నా అన్నాడు. మరో దగ్గర తాను ఎంపిసి తీసుకున్నానని చెప్పాడు. ఇలా ఎక్కడికెళ్తే అక్కడ ఇలాంటి మాటలు మాట్లాడుతూ వచ్చారు. కాని పెద్దగా పవన్ వ్యాఖ్యల్ని సీరియస్‌గా తీసుకోలేదు. కాని ఎప్పుడైతే జనసేన స్థాపన చేశారో అప్పటి ఆయన మాటలు మార్చుతున్న విధానం వల్ల క్రెడిబిలిటీ దెబ్బతిన్నదని చెప్పడంలో సందేహం లేదు. తొలుత చెగువేరా వంటి పోరాట యోధుడు లేడంటూ కీర్తించడం మొదలు పెట్టారు. దాంతో ఆయన అభిమానులంతా చెగువేరా బనియన్లు వేసుకోవడం అలవాటు చేసుకున్నారు. టూవీలర్ వెయికిల్స్ మీద చెరువేరా బొమ్మలు వేసుకున్నారు. కొన్ని సినిమాల్లో చెగువేరా ధరించే దుస్తులను వేసుకున్నారు. ఇలా పెద్దఎత్తున ప్రచారం చేశారు. కాని అసలు చెగువేరా అనే వ్యక్తి క్యూబాలో ఏం చేశాడన్నది ఎవరికీ తెలియదు. నోట్లో చుట్ట ముక్క పెట్టుకొని ఫోజులిచ్చిన చెగువేరా వల్ల క్యూబాలో వచ్చిన మార్పు ఏమిటో తెలియదు. అయినా ఆయన చెగువేరా జీవితంతో నేర్చుకున్నదేమిటో కూడా ఎప్పుడూ చెప్పింది లేదు. తాను చెగువేరాలాగా పోరాటం చేసిందేమీ లేదు. తర్వాత కొంత కాలానికి తాను కమ్యూనిజమ్ బావాలు వున్న కుటుంబంలో పుట్టానన్నారు. తన తండ్రికి దైవారాధన అంటే అసలే ఇష్టం వుండేది కాదన్నారు. ఇవన్నీ ఆయన స్వయంగా చెప్పిన మాటలే. ఇంట్లో పూజ చేసిన తర్వాత మంగళహారతిలో వుండే దీపానికి తన తండ్రి సిగరెట్ అంటించుకునేవారంటూ చెప్పారు. అంటే తనకు సనాతన ధర్మాల మీద నమ్మకాలు లేవంటూ చెప్పారు. తన కుటుంబం క్రిస్టియానిటీతో ముడిపడి వుందన్నారు. తన కొడుక్కు ఏదో చిన్న గాయమైన సందర్భంలో మేరీ మాతను తలుచుకుంటే ఆ నొప్పి తగ్గిపోయిందని చెప్పాడు. అసలు క్రైస్తవులలో మేరీ మాతను పూజించే వర్గం చాలా తక్కువ. కాని ఆయన మేరీ మాతను పూజించానని చెప్పారు. ప్రజల ఆహారపు అలవాట్లపై ఆ మధ్య పెద్దఎత్తున వివాదం చెలరేగింది. ఆ సమయంలో తాను భీఫ్‌ను వ్యతిరేకించాలన్న ఒత్తిడేదైనా వస్తే ముందు దానిని తింటానంటూ చెప్పారు. తర్వాత సినీ నటుడు ఆలీ కూతురు వివాహ సమయంలో ఆలీ ఇంట్లో విందుకు హాజరైన పవన్ కింద కూర్చొని ముస్లిం సంప్రదాయం ఎంతో గొప్పదన్నారు. ఇంత వరకు బాగానే వుంది. తాను అన్ని మతాలకు అతీతడనంటూ ప్రజల్లోకి వెళ్లిన పవన్ కాళ్యాన్ గెలిచిన తర్వాత ఇటీవల తిరుమల లడ్డూ వివదంలో సనాతన ధర్మ రక్ష పరిరక్షకుడి అవతారం ఎత్తారు. దాన్ని కూడా ఎవరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. కాని ఆయన అడుగుడుగునా చెప్పిన మాటలకు, ఆచరిస్తున్న విధాలకు పొంతన లేకుండాపోయింది. ఆయన అసలు నిజస్వరూపం బైట పడిపోయింది. కేవలం తన రాజకీయ భవిష్యత్తు కోసం ఎలాంటి నిచ్చెనైనా వాడుకుంటాడని అర్థమైపోయింది. ఒకప్పుడు సమాజంలో ఏవైనా వివాదాలు జరుతున్నాయంటే అవి హిందు మత వాదుల వల్లనే అంటూ కూడా మాట్లాడిన సందర్భం వుంది. కాని ఇప్పుడు హిందూ మతం జోలికి వస్తే ఒక్కొక్కడి తాట తీస్తానంటూ చెప్పడం మొదలు పెట్టారు. అసలు పవన్ కళ్యాణ్ ఎక్కడ మొదలు పెట్టారు. ఎక్కడకు వచ్చారు. అసలు బొంత పురుగు సీతా కోక చిలుకగా మారినట్లు తాను ఏదిచెప్పినా అందంగా వుంటుందనుకుంటున్నాడో ఏమో? అన్న సందేహం కలుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే తిరుమల లడ్డూ విషయంలో పవన్ చేసిన అతి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిందనేచెప్పాలి. ఇక కులం విషయానికి వస్తే ఎవరు ఔనన్నా, ఎవరు కాదన్నా మన దేశ సమాజిక వ్యవస్థ కులాల పునాదుల మీదే ఆధారపడి వుంది. చివరకు ముస్లింలలో కూడా హెచ్చు తగ్గులున్నాయి. అందులో కూడా కులాలు గూడు కట్టుకొని వున్నాయి. కాని తాను అందరివాడినంటూ రాజకీయం మొదలు పెట్టాడు. తనకు ఏ కులం లేదన్నాడు. అందరి వాడిని అని చెప్పినా ప్రజలు నమ్మలేదు. ఏ కులం పవన్‌ను నమ్మి ఓట్లు వేయలేదు. వెంటే తన రూటు మార్చుకున్నాడు. కుల రాజకీయం చేస్తే తప్ప రాజకీయ మనుగడ లేదనుకున్నాడు. కులాన్ని ఏకంచేసే పని పెట్టుకున్నారు. ఇక్కడ సక్సెస్ సాధించాడు. కులం లేని రాజకీయం లేదని జ్ఞానోదయం పొందాడు. ఆ కులం పునాదుల మీద మత రాజకీయాన్ని నిలిపి ఇక తనకు తిరుగుండదన్న ఆలోచన చేశాడు. ఇదే సమయంలో తిరుమల లడ్డూ వివాదం తనకు కలిసొస్తుందని భావించాడు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మించి స్పందించడం మొదలు పెట్టారు. విజయవాడుకు వరదలు వచ్చిన సమయంలో ఆయన ప్రజలకు దూరంగా వున్నారు. ఏదో సాకుచెప్పి తప్పించుకున్నాడు. కాని మత రాజకీయం అవసరం వచ్చేసరికి ఈ వారంలో రోజుల్లోనే రకరకాల విన్యాసాలు వేశాడు. తిరుమలలో అపచారం జరిగితే అక్కడ ప్రాయశ్చితం చేసుకోవాలి. కాని విజయవాడ కనకదుర్గ ఆలయం మెట్లు కడిగి పాపపరిహారం చేసినట్లు చెప్పుకున్నాడు. విచిత్రమైన రాజకీయం నెరిపాడు. ఇక ప్రాయశ్చిత్త దీక్ష పేరును మొదలు పెట్టి తనకన్నా హిందూ పరిరక్షకుడు లేడన్నట్లు విపరీత ప్రచారం మొదలు పెట్టారు. అది మొదటికే మోసం తెచ్చిపెట్టింది. మొదటి నుంచి పవన్ చెప్పుకునే సినీ డైలాగ్ ఇప్పుడు మళ్లీ ఆయనకే విచిత్రంగా వినిపిస్తోంది. నాకొక తిక్కుంది..అదిసినిమాల వరకే లెక్క పనిచేసింది..కాని ఇప్పుడు ఆ తిక్కకు రాజకీయల్లో దారి మూసుకుపోయే పరిస్థితి ఎదురౌతోంది. ఇక ఆ తిక్కేమిటో ఆ లెక్కేమిటో ప్రజలు కూడ తేల్చే సమయం భవిష్యత్తులో ఎలా వుంటుందో చూడాలి. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రింకోర్టు వ్యాఖ్యలతో పవన్ రాజకీయం ఎటు మలుపు తిరుగుతుందో కూడా చూడాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి TELUGU DAILY


నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం

మంగళవారం 01-10-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 154 రూ॥ 6.00







# దసరా లోపే.. నియామక పత్రాలు

- 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చాం
- పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి కృషి
- పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదు
- డిఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,నేటిధాత్రి:** అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉ ంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.
డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం

8 లో



## ఆవు ఇకపై 'రాజ్యమాత'

మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

**ముంబై,నేటిధాత్రి:** మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆవును 'రాజ్యమాత'గా

5 లో



## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

- శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు
- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు
- ప్రస్తుత పరిస్తితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు

5 లో

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తలు

ఇజ్రాయిల్ దాడులతో పెరుగుతున్న ఆందోళనలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:** ఇజ్రాయెల్ హిజ్బుల్లా అగ్రనాయకత్వాన్ని అంతమొందిస్తూ

5 లో

# మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్



- లక్షన్నర కోట్లు పెట్టి ఏం సాధిస్తారు
- ఇళ్లు ఇస్తామని..ఇప్పుడు కూలుస్తారా
- మూసీలో పట్టాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ
- నమామీ గంగే ప్రాజెక్టుకే 40వేల కోట్లు
- సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:** మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని

10 లో

## దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా బీఆరెఎస్ నేతలు

మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,నేటిధాత్రి:** భారాస నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్

10 లో



## క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలి

ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు.. ఈ నెల 3 నుంచి క్షేత్ర స్థాయిలో పరిశీలన

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టనున్న ప్రక్రియను సమర్థంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఒక వేళ పూర్తిగా పట్టణ/ నగర నియోజకవర్గమైతే రెండు వార్డులు/ డివిజన్లు, పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే రెండు గ్రామాల్లో మొత్తంగా 238 ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన

10 లో



## అమ్మవారి సేవలో పాత్రులమౌవుతాం

**హైదరాబాద్,నేటిధాత్రి:** అక్టోబర్ 3తేదీ నుండి 12వ తేది వరకు జరిగే శ్రీ ఓరుగల్లు భద్రకాళీ

10 లో

# ఇచ్చిన హామీలు మరిచారా? నటిస్తున్నారా ?

- రుణామఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇందిరాపార్క్ వద్ద దర్నాలో బీజేపీ నేతల విమర్శలు



**హైదరాబాద్,నేటిధాత్రి:** ఇచ్చిన హామీలు మరిచావా? మరిచిపోయినట్లు నటిస్తున్నావా'..అంటూ భాజపా శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. రైతు హామీల సాధన కోసం భాజపా ప్రజా ప్రతినిధులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష చేపట్టారు. రేపు ఉదయం పదకొండు గంటల వరకు జరిగే ఈ దీక్షను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, గోడెం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీశ్‌బాబు దీక్షలో కూర్చున్నారు. రుణమాఫీ పూర్తిగా సాధ్యం కాదని తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు హామీలు ఇచ్చారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి అప్పట్లో కేసీఆర్ కూడా పూర్తి చేయలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి హామీని కూడా ఆయన నెరవేర్చలేదు. రూ.లక్ష రుణమాఫీకి రూ.24 వేల కోట్లు అవసరమైతే.. కేవలం రూ.14 వేల కోట్లు ఇచ్చారు. అని ఈటల అన్నారు.

## కేసీఆర్ పదేళ్లపాటు రైతులను మోసం చేశారు

- ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం
- బీజేపీ రైతు దీక్షలో ఎంపి రఘునందన్ రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:** కేసీఆర్ పదేళ్ల పాటు చాలా హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారని..

5 లో

## కాంగ్రెస్ రైతులను నమ్మించి మోసం చేసింది

- హామీలు ఇచ్చి గద్దెనెక్కాక వాటిని మరచి పోయారు
- ఇందిరాపార్క్ వద్ద దీక్షలో ఎంపి అర్వింద్ విమర్శలు

5 లో



## పేదల బతుకులు ముఖ్యమా..? సుందరీకరణ ముఖ్యమా?

మూసీ సుందరీకరిస్తే ఎవరి బతుకులు బాగుపడతాయి.. సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు అతీగతీ లేదని మాజీ మంత్రి,

10 లో

## వన్ నేషన్ పేరుతో ప్రజాస్వామ్యం ఖూనీ

- రాజ్యాంగాన్ని విధ్వంసం చేసే కుట్రలో మోడీ
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపణ

**హైదరాబాద్,నేటిధాత్రి:** వన్ నేషన్ పేరిట హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని

5 లో

## శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి

- కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా
- చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే స్టే విధిస్తాం
- హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం
- వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా

**హైదరాబాద్,నేటిధాత్రి:** హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్త మయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడు తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం

10 లో

## మూసీ సుందరీకరణకు హైడ్రాకు సంబంధం లేదు

- మూసీలో మార్కింగ్ కూడా మేం చేపట్టడం లేదు
- ఇదంతా మూసీ రివర్ ఫ్రంట్ కార్యక్రమన్న రంగనాథ్



**హైదరాబాద్,నేటిధాత్రి:** మూసీ సుందరీకరణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదన్నారు. మూసీ నది పరిధిలో నివసిస్తున్న వారిని హైడ్రా తరలించడం లేదని, నదిలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదన్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని, మూసీ సుందరీకరణ అనేది ప్రత్యేక ప్రాజెక్టని చెప్పారు. దానిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్

5 లో


రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో "స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు: 9908658888 8297779999

# వన్ నేషన్ పేరుతో ప్రజాస్వామ్యం ఖూనీ



**హైదరాబాద్,నేటిధాత్రి:**
వన్ నేషన్ పేరిట హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ విమర్శలు చేశారు. వన్‌నేషన్ పేరుతో హక్కులను కాలరాస్తు ఆర్డినెన్సు లు తీసుకొచ్చే ఆలోచనలను కేంద్రం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. అదే జరిగితే ప్రజాస్వామ్యం ఉండదని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేస్తోందని ఆరోపించారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమవు తామని వార్నింగ్ ఇచ్చారు. నేపాల్‌లో అధిక వర్షాల ప్రభావం బీహార్ మీద పడిందని చెప్పారు. దాన్ని పరిశీలించడానికి కేంద్ర పార్టీ బృందం వెళ్తోందని తెలిపారు. అక్కడ ఎలాంటి సహాయచర్యలు చేపట్టాలనే దానిపై సమావేశంలో చర్చించిన తర్వాత ప్రకటిస్తామని అన్నారు.. హైడ్రాపై నారాయణ షాకింగ్ కామెంట్స్ చేశారు. హైడ్రా చాలా హడావుడి చేస్తోందన్నారు. వికారాబాద్‌లో ఫిరంగి నాలానీ ప్రక్షాళన చేయాలని గతంలో వికారాబాద్ నుంచి ఇబ్రహీంపట్నం వరకు ర్యాలీ చేపట్టామని గుర్తుచేశారు. చెరువులు, కుంటలు ఉంటే భూ గర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అక్రమ నిర్మాణాలు కూల్చితే పెద్దగా సమస్యే లేదని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని నిర్వాసితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించి మూసీ ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు.. కొంతమంది అడ్డు పడుతారు.. సమస్య ఉంది కాబట్టి వ్యతిరేకిస్తారని అన్నారు. నిర్వాసితులను కొత్త ఇళ్లలోకి తరలించిన తర్వాత కూల్చాలని సూచించారు. పేదలకు ప్రత్యామ్నాయాలు చూపకుండా కూల్చోద్దని కోరారు. ఫిరంగి నాలాను ప్రక్షాళన చేయాలని అన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లు అక్రమంగా ఉంటే కూల్చాల్సిందేనని అన్నారు. పేదలకు అన్యాయం చేయొద్దని తెలిపారు. భారత దేశంలో మౌలిక సదుపాయాల కొసం విపరీతంగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. హైవేలకు , ఎక్స్‌ప్రెస్ హైవే లు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అయితే... ఎక్స్‌ప్రెస్ హైవేలో సైడ్స్‌లో చాలా హైట్‌లో గోడలు కడుతున్నారని వివరించారు. రైతుల భూములు చుట్టూ ఉంటాయని... వారు ఎక్కడ నుంచి నడవాలని ప్రశ్నించారు. తాత్కాలిక ఉపశమనం కోసం అక్కడక్కడ గ్యాప్ ఇస్తున్నారని చెప్పారు. కానీ తమ డిమాండ్ మొత్తం దేశవ్యాప్తంగా ఎక్స్ ప్రెస్ వేలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలనేదే ప్రధాన డిమాండ్ అని తెలిపారు. సర్వీస్ రోడ్‌లో ఉండాల్సిందేనని చెప్పారు. అభివృద్ధి జరగాలి.. అంటే... అదాని అభివృద్ధి కాదని.. అందుకే కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి లేఖ రాశామని తెలిపారు. రైతులకు అన్యాయం చేస్తే... తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని సీపీఐ నారాయణహెచ్చరించారు.

# కేసీఆర్ పదేళ్లపాటు రైతులను మోసం చేశారు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేసీఆర్ పదేళ్ల పాటు చాలా హామిలు ఇచ్చి రైతులను మోసం చేశారని.. దీంతో ఎందరో అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. చనిపోయిన రైతు కుటుంబాలను కనీసం పరామర్శించని బీఆర్ఎస్ నేతలు ఇవ్వాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు భూసార పరీక్షలు చేయలేదని చెప్పారు. నాడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ అదే విధానాన్ని అవలంభిస్తున్నాయని ధ్వజమెత్తారు. సోమవారంఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పంట నష్టపోతే ఆదుకునేందుకు ఫసల్ బీమాను కేంద్రం తీసుకువస్తే.. కేసీఆర్ ఎందుకు తెలంగాణలో అమలు చేయనివ్వ లేదని ప్రశ్నించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఎంత అపఖ్యాతి మూటగట్టుకుందో.. 10 నెలల్లో కాంగ్రెస్ అంత మూట గట్టుకుందని విమర్శించారు. కేసీఆర్.. ఫామ్ హౌస్‌ను జాతికి అంకితం చేస్తావా? ఏం చేస్తావో తెలియదని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని అన్నారు. కేసీఆర్ అవినీతి లక్ష కోట్లను సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి కక్కిస్తామని హెచ్చరించారు. నాడు పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారని.. కానీ ఇప్పుడు సిట్టింగ్ జడ్జి దొరకలేదా? రిటైర్ అయిన జడ్జితో సిట్ వేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ మూసీ సుందరీకరణ పేరిట కొత్త డ్రామా మొదలు పెట్టారని విమర్శించారు. తెలంగాణలో రైతుల సమస్యలు తీర్చడం బీజేపీకే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ఒక 420 అనే విషయం అందరికీ తెలుసునని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు చేశారు.

# కాంగ్రెస్ రైతులను నమ్మించి మోసం చేసింది



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ రైతులను నమ్మించి మోసం చేసిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శించారు. ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కాక ఇప్పుడు వాటిని మరచి పోయారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేఎల్పీ నేత అయినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన ఎన్నో స్కాములు, అవినీతిని బట్టబయలు చేశారని అన్నారు. కాంగ్రెస్‌కు హైదరాబాద్‌లో సీట్లు రాలేదు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలకు గ్రామీణ ప్రాంతాల్లో ఓట్లు వచ్చాయని చెప్పారు. సోమవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అందుకే ఇక్కడ పేదల ఇళ్లను కూలుస్తు న్నారని విమర్శించారు. తొమ్మిదేళ్లు తెలంగాణలో ప్రజా కంటగింపు పాలనను చూశామన్నారు. కేసీఆర్ ఇక అధికారంలోకి రాడని.. నేరుగా సీఎం రేవంత్‌రెడ్డి పేదల ఇళ్లను కూలుస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలను ఒకలా.. హిందువులను మరోలా చూస్తున్నారని ధ్వజమెత్తారు. హిందువుల ఇళ్లను మాత్రమే హైడ్రా కూలుస్తుందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీలేదు.. రైతు భరోసా లేదు.. బోనస్ ముచ్చటే లేదని మండిపడ్డారు. ప్రమాదవశాత్తు పంట నష్టం జరిగితే ఆదుకునే నాథుడే లేరని ఎంపీ అరవింద్ అన్నారు. కేసీఆర్.. ఒక ఎకరాకు కోటి సంపాదిస్తున్నాడట.. కోటి సంపాదన ఎలా సాధ్యమో తెలుసుకునేందుకు ప్రభుత్వం నుంచి ఒక టీమ్‌ను ఆయన ఫాంహౌస్‌కు కూడా పంపాలని కోరారు. పరిశీలించడానికి రేవంత్ టీంను ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు గైడ్ చేయాలని సూచించారు. కేసీఆర్ దిగిపోయాక ఆయన మాటలను చాలా మిస్ అవుతున్నానని అన్నారు. ఉద్యమ సమయంలో ఆయన పులిలా ఉన్నారు.. ఇప్పుడు పిల్లి లాగా అయ్యారని ఎంపీ అరవింద్ విమర్శలు చేశారు. కేసీఆర్.. తెలంగాణను నట్టేటా ముంచారని ఎంపీ అరవింద్గ ÷ర్ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే దారిలో పోతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు అగ్రికల్చర్ పాలసీ ఎందుకు తీసుకురాలేదని ఎంపీ అరవింద్ ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అల్లం, పసుపుకు తేడా తెలియదని.. ఆయన కూడా ఈరోజు మాట్లాడుతున్నారని ఎంపీ అరవింద్ ఎద్దేవా చేశారు. కేసీఆర్‌లాగే వరి మాత్రమే వేసుకునే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. రేవంత్ ప్రభుత్వంలో రైతు భరోసా కాదు.. బీమా కూడా అందట్లేదని ఎంపీ అరవింద్ ఆరోపించారు. మాజీ ప్రధాని ఇందిరమ్మను కూడా ప్రశాంతంగా ఉండనివ్వ కుండా ఇంకా బదనాం చేస్తున్నారని అన్నారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూళ్లను ప్రారంభిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉంటే.. కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కు పడుతుందని చెప్పారు. ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని కోరారు. కేసీఆర్‌ను ఆయన ఫ్యామిలీని చూసి ఇప్పటి పరిస్థితుల్లో ఎవరూ ఓటు వేయరని అన్నారు. బీజేపీ నేతలు అంతా ఇలాగే కలిసి కట్టుగా బలమైన అపొజిషన్‌గా వెళ్తే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం మనదేనని ఎంపీ అరవింద్ స్పష్టం చేశారు.

# మూసీ సుందరీకరణకు హైడ్రాకు సంబంధం లేదు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
మూసీ సుందరీకరణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదన్నారు. మూసీ నది పరిధిలో నివసిస్తున్న వారిని హైడ్రా తరలించడం లేదని, నదిలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదన్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని, మూసీ సుందరీకరణ అనేది ప్రత్యేక ప్రాజెక్టని చెప్పారు. దానిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోందని వెల్లడించారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఆందోళనలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ ఇచ్చారు. నదీ పరివాహక ప్రాంతంలో నివాసితుల భద్రత, పునరావాసం, కూల్చివేతలకు సంబంధించిన వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, కమిషనర్ కొన్ని ముఖ్యమైన వివరాలను వెల్లడించారు. మూసీ నదికి ఇరువైపులా జరుగుతున్న సర్వేలు హైడ్రాకు సంబంధించినవి కాదని స్పష్టంగా అవగాహన చేయాలని కోరారు. ఈ సర్వేలు హైడ్రా చట్టం లేదా ప్రాజెక్టుకు సంబంధించినవి కాదని తెలిపారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను హైడ్రా తరలించడం లేదని ఆయన స్పష్టం చేశారు. నివాసితులపై జరుగుతున్న ఇబ్బందులు తప్పనిసరిగా నివారించబడాలని హైడ్రా సంస్థ భావిస్తోందన్నారు.
మూసీ పరివాహక ప్రాంతంలో ఎలాంటి ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని ఆయన తెలిపారు. ఇది నివాసితుల కష్టాలను, అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేయబడిన నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్నదని, ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంతాన్ని అందంగా మార్చడం, పర్యావరణ సురక్షణపై దృష్టి సారించడం ద్వారా స్థానిక ప్రజలకు ప్రయోజనాలు అందించడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ ప్రకటనలు, వాస్తవాలను స్పష్టం చేసేందుకు, ప్రజల భద్రతా ఆశలపై హైడ్రా సంస్థ కట్టుబడినట్టు తెలియజేయడానికి ఒక ప్రయత్నమన్నారు. ప్రజలు భద్రత కోసం కృషి చేయాలని, వాటిని మరింత నిశ్చితంగా, సహాయకరంగా చూడాలని కమిషనర్ కోరారు. ప్రజల, హైడ్రా సంస్థ మధ్య అనుబంధాన్ని మెరుగుపరచడం, స్థానిక అభివృద్ధికి దోహదం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని.. ఆయన సూచించారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఇజ్రాయెల్ హిజ్బుల్లా అగ్రనాయకత్వాన్ని అంతమొందిస్తూ వస్తోంది. సెప్టెంబర్ 27న హిజ్బుల్లా గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను చంపేసింది. గత వారంలో వైమానిక దాడుల్లో 7 మంది కీలక కమాండర్‌లను హతమార్చింది. టెర్రర్ గ్రూప్ సెంట్రల్ కౌన్సిల్‌లోని సీనియర్ సభ్యుడు నబిల్ కౌక్‌ను కూడా చంపేశారు. భీకర దాడులు కొనసాగుతున్నప్పటికీ హిజ్బుల్లా దళాలు ప్రతిఘటిస్తూనే ఉన్నాయి.హిజ్బుల్లా నేత నస్రల్లా మరణం తరువాత మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగాయి. నస్రల్లా మృతితో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు. దక్షిణ బీరుట్‌లోని హిజ్బుల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడులు చేసిన తర్వాత ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. నస్రల్లాను అంతమొందించడంతో ఖమేనీని సురక్షిత ప్రదేశానికి తరలించారు. లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలోని ఓ నివాస భవనంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్(ఎఆఈ) దాడులు చేయడం ఇదే తొలిసారి. కోలా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనం పైఅంతస్తుపై ఐడీఎఫ్ బాంబులు ప్రయోగించింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు నివాస సముదాయాలపైనా విరుచుకుపడటంతో ప్రాణనష్టం మరింత పెరిగే అవకాశం ఉంది.లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు జరిపింది. తాజా దాడిలో 100 మందికి పైగా మరణించారు.350 మందికి పైగా గాయపడినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. శనివారం జరిగిన వైమానిక దాడుల్లో 33 మంది మృతి చెందగా, 195 మంది గాయపడ్డారు. గత రెండు వారాలుగా లెబనాన్‌లో ఐడీఎఫ్ జరుపుతున్న దాడుల్లో మృతుల సంఖ్య మొత్తంగా వెయ్యి దాటినట్లు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి 9:30కు ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో నస్రల్లా మరణించినట్లు హిజ్బుల్లా శనివారం ప్రకటించింది. బీరుట్‌లోని హిజ్బుల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం 80 టన్నుల బాంబుతో దాడి చేసింది. నస్రల్లా తన కుమార్తెతో అక్కడ ఉన్నాడని తెలిసింది. బాంబు దాడి అనంతరం.. ఇజ్రాయెల్ సైన్యం తన సోషల్ మీడియా ఖాతాలలో 'హసన్ నస్రల్లా ఇకపై ప్రపంచాన్ని భయపెట్టలేడు' అని పోస్ట్ చేసింది.



# ఆవు ఇకపై 'రాజ్యమాత'

**ముంబై,నేటిధాత్రి:**
మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆవును 'రాజ్యమాత'గా ప్రకటించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేద కాలం నుంచి దేశీయ గోవుల ప్రాముఖ్యత, వాటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. భారతీయ సమాజంలో ఆధ్యాత్మిక, శాస్త్రీయ, చారిత్రికంగా ఆవు ప్రాముఖ్యతను ఇది తెలియజేస్తుందన్నారు. మానవ పోషణలో దేశవాళీ ఆవు పాల ప్రాముఖ్యత, ఆయుర్వేద, పంచగవ్య చికిత్సలు, సేంద్రియ వ్యవసాయంలో ఆవు ఎరువు ఉపయోగం వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని ఆవును 'రాజ్యమాత'గా ప్రకటించినట్లు పేర్కొన్నారు. మహారాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమ అభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్యశాఖ ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.
కాగా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని మంత్రివర్గం కూడా సోమవారం కీలక నిర్ణయం తీసుకున్నది. దేశీయ ఆవుల పెంపకం కోసం రోజుకు రూ.50 మంజూరు చేసే సబ్సిడీ పథకానికి ఆమోదం తెలిపింది.
మరోవైపు నవంబర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో హిందువులను ఆకట్టుకునేందుకు ఆవును 'రాజ్యమాత'గా పేర్కొంటూ షిండే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రతిపక్షాలు విమర్శించాయి.



# "ఎంఈఓ" లకు వడుప్సా నేతల సన్మానం

నేటిధాత్రి, వరంగల్ తూర్పు:
ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్, ఖిలా వరంగల్ మండలంల ఎంఈఓ లు గంప అశోక్ కుమార్, వి. ప్రసాద్ లను వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ నేతలు వరంగల్ ఎంఈఓ కార్యాలయంలో సోమవారం పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారు కె భూపాల్ రావు, వరంగల్ డివిజన్ అధ్యక్షులు బొల్ల%శీ% కనకయ్య, సెక్రటరీ విలియమ్స్, కోశాధికారి సుధీర్, డివిజన్ సలహాదారు విద్యాసాగర్, ఉపాధ్యక్షులు రాజు, జి సురేష్ , జాయింట్ సెక్రటరీ నసీర్, కన్వీనర్ ఖలీల్, లీగల్ కన్వీనర్ ఉస్మాన్, అకాడమిక్ కన్వీనర్ అశోక్, కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, సమీర్, లియాకత్ అలీ, మురళి, గౌస్ తదితరులు పాల్గొన్నారు,



# ఇన్చార్జి ఎంఈఓగా ప్రభాకర్ రావు

గంగాధర నేటిధాత్రి:
గంగాధర మండల ఇంచార్జ్ విద్యాధికారిగా ఏనుగు ప్రభాకర్ రావు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఎంఈఓ ను మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఈఓ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పర్రెం లక్ష్మారెడ్డి, గుడి అనంతరెడ్డి, చిప్ప వీరేశం, తౌర్రికొండ మల్లయ్య, గంగాధర రాజేశం, మిట్టపల్లి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గూ తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిపింది. తత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హోమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని.. తన దర్యాప్తును ప్రారంభించింది.



## కొండ సురేఖ పై అనుచిత వాక్యాలు చేసిన వారిపై
# కఠినంగా చర్యలు తీసుకోవాలి

**బిఎస్ఎఫ్, ఏబిఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన**

హనుమకొండ, నేటిధాత్రి:
బిఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాడాపాక రాజేందర్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర బీసీ సామాజిక వర్గానికి చెందిన బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ, అడవి శాఖ మంత్రివర్యులు, శ్రీమతి కొండ సురేఖ పై అనుచిత వాక్యాలు వివరించిన వారిపై కఠినంగా శిక్షించాలని వారు అన్నారు.. దేశంలో రాష్ట్రంలో మహిళలకు సమాన హక్కులు కల్పిస్తున్న తరుణంలో ఒక మహిళ మంత్రిపై కావాలని ఒక దురుద్దేశంతో ఈ విధంగా మాట్లాడడం సరికాదని ఇట్టి విషయంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మంత్రి కొండ సురేఖ పై అనుచిత వాక్యాలు చేసిన వారిపై కఠినంగా శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం విజ్ఞప్తి చేస్తున్నాం.. భవిష్యత్తులో మహిళా మంత్రులపై ఎవరైనా ఏ పార్టీ వారైనా అనుచిత వాక్యాలు చేసినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాకన్న సుభాష్ ప్రవళిక సునీత రమ్య కావ్య శ్రీ అనిత పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు కృషి చేయాలి

**టిజిఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి పత్రం అందజేత**



**మంచిర్యాల,నేటిధాత్రి:**
రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని న్యాయవాది, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతె, జిల్లా సభ్యుడు మాడుగుల కుమార్ లు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్ కు బెల్లంపల్లి లోని తన నివాసంలో వినతి పత్రాన్ని అందజేశారు
నేడు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలపై అనేక దాడులు, హత్యలు, అత్యాచారాలు, కుల దూషణలు పెరిగిపోతున్నాయని, జరుగుతున్న అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు మీరు కృషి చేయాలని,
ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కేవలం కాగితాల పైన కాకుండా సమాజంలో మార్పు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని,
ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ నిరోధక చట్టం నిర్వీర్యం కాకుండా చూడాలని, గ్రామస్థాయిలో చట్టాలపై అవగాహన కల్పించాలని,చట్టం సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు చేపడితేనే బలహీన వర్గాల ప్రజలైన ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరుగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు

# గదరాజు చందుకు డాక్టర్ రేట్



చేర్యాల,నేటిధాత్రి:
అమ్మ కష్టం అన్నల ప్రోద్బలం తో డాక్టరేట్ సాధించానని గద రాజు చందు అన్నారు .తాతలు,తండ్రులు వెట్టి కష్టం చేసిన కుటుంబం తనది,గొడ్డు కష్టంజేసినా,గడ్డు కాలం గట్టెక్కలేని పరిస్థితి,రెక్కాడితే గానీ డొక్కాడని బతుకు వారిది,ఎద మాటున వెతలను దాచి,ఎతలకు ఎదురీది,కన్నవారి కష్టాలను తలచుకుంటూ,కడగండ్ల వడగండ్లను తట్టుకొని,కన్న కలలు ఆవిరవుతున్న వేళ తోడపుట్టిన అన్న తోడుగా నిలిచి, ఆశలకు ఊపిరి పోసి బ్రతుకు త్రోవకు బాసటగా నిలిచి,భావితరాలకు మార్గదర్శి అవ్వాలని ఉన్నత విద్యనభ్యసించి అత్యున్నత శిఖరాలకు ఎదగాలి అని అన్నల ప్రోద్బలంతో బడిబాటపట్టి అంచెలంచెలుగా ఎదిగి యూనివర్సిటీకి వచ్చి, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా కేసీఆర్ నాయకత్వంలో విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేస్తూనే అటు రాజకీయాలను, ఇటు సదువును కొనసాగిస్తూ నిమ్న కులాల జీవన విధానం, వారి సాంస్కృతిక నేపథ్యాలను వెలికి తీయాలనే తపనతో 'దొమ్మర కులస్తుల సంస్కృతిక-సాహిత్య పరిశీలన' అనే అంశం పరిశోధనకు ఎంచుకుని కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు గౌనానాయక్ మార్గదర్శకత్వంలో పరిశోధన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, పరిశోధన పూర్తిచేసిన సందర్భంగా యూనివర్సిటీ అధికారులు పరిశీలించి,చందు కు డాక్టరేటు అవార్డు ఇవ్వడం జరిగింది. డాక్టరేట్ పొందిన గదరాజు చందును, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు, కుటుంబ సభ్యులు, సాహితీకారులు, మిత్రులు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు అభినందిస్తూ భవిష్యత్తు ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అభినందించారు.

# తిరుమల లడ్డు నాణ్యత లోపంపై వినతి పత్రం



**వనపర్తి, నేటిధాత్రి :**
జిల్లా కేంద్రంలో తిరుమల లడ్డు తయారికి నెయ్యి 325 రూపాయలకు తక్కువ దరకు టేండర్లు వేసి కొనుగోలు చేసి లడ్డు తయారు చేయించి భక్తులకు నాణ్యత లేకుండా పంపిణీ చేశారని హిందూ సంఘాలు నాయకులు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో గోశాల నిర్వాహకులు రామాచార వర్తక సంగం మాజీ అధ్యక్షులు మరిడీ బద్రీనాథ్ హిందూ సంఘాల.నాయకులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో తిర్మలపూర్ గ్రామపంచాయతీలో మేకల వీర మల్లయ్య(50).. కల్లేపల్లి గ్రామపంచాయతీలోని బచ్చిరెడ్డి కుంట తండాలో కాట్రావత్ మంగ్లీ(85) అనారోగ్యంతో మరణించారు..అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వీరి కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, చుక్క మల్లయ్య, చుక్క రామచంద్రయ్య, పెరుమల్ల నర్సింహులు శ్రీనివాస్ రెడ్డి, పోలేపల్లి నర్సింలు, వెంకటేష్ గ్రామస్తులు మరియు. బచ్చి రెడ్డి కుంట తండా వాసులు..చందర్,



బిచ్య, భీమ్లా, కిషన్, రమేష్, శ్రీను, గోపి, జన్యా, రమేష్, శంకర్, తండావాస్తవ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# కోటగుళ్ళకు రూ.5 వేల తో పూజా సామాగ్రి వితరణ

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని నహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు పరశు రాంపల్లి ఓసి శ్రీ గనిలో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేస్తున్న కర్రీ వాసు, అరుణ దంపతులు వారి కుమార్తె యోగిత జన్మదినం సందర్భంగా రూ.5 వేల తో సోమవారం పూజా సామాగ్రిని అందజేశారు మొదట ఆలయంలో స్వామివారికి వాసు అరుణ దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు కోటగుళ్ళకు పూజా సామాగ్రిని అందజేసిన



వాసు అరుణ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# తిరుమలలో లడ్డు నాణ్యత లోపంపై నిరసన ర్యాలీ

**వనపర్తి, నేటిధాత్రి :**
తిరుమలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పుడు లడ్డు తయరిలో నాణ్యత లోపం లో కొవ్వు నూనె తీసి లడ్డు తయారీ చేసి నందుకు నిరసనగా రాజీవ్ చౌక్‌లో హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు కొద్దిసేపు నెలపై కూర్చుని నిరసన తెలిపి బైటాయించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్‌లో రాష్ట్ర బిజెపి నాయకులు న్యాయవాది మున్నూరు రవీందర్ మాట్లాడుతూ దేవాలయాలకు కమిటీలు క్రిస్టియన్ వారిని నియమించుకున్నారని ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు .325 రూపాయలకు నెయ్యి కొనుగోలు చేశారని తక్కువ ధరకు టెండర్లు వేశారని అన్నారు. విదేశీయులు టెండర్లు తక్కువ దరకు వేసినచో అదుగుతారని ఆయన తెలిపారు. గతంలో తిరుమల శ్రీవారి దర్శనం చేసుకొని భక్తులు లడ్డు ప్రసాదం పంచుకొని తేనె



వారమని అన్నారు లడ్డు రుచి కరంగా ఉం దే దని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజధాని లేకుండా చేశారని ఆయన ఎద్దేవా చేశారు హిందువులను ఉద్దేశించి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ అయ్యలూరి రఘునాథ చార్యులు గోశాల నిర్వాహకులు రామాచార్యులు హిందూ సంఘాల నాయకులు ప్రసంగించారు జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ వర్తక సంఘం మాజీ అధ్యక్షులు బద్రీనాథ్ ఆవోప అధ్యక్షులు కలకండ శ్రీనివాలు జిల్లా ఆర్యవైశ్యులు దాచ లక్ష్మీనారాయణ శివకుమార్ బచ్చు వెంకటేష్ కొండ ప్రశాంత్ పట్టణ ఆర్యవైశ్యులు మద్దతు తెలిపారు . హిందూ సంఘాల నాయకులు ర్యాలీ గా వెళ్లి కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్, నేటిధాత్రి :**
జిహెచ్ఎంసి కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలిని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లలో సిసి రోడ్లు, జిమ్, కమ్యూనిటీ హాల్ , స్మశాన వాటిక, వివిధ సమస్యల గురించి చర్చించడం జరిగింది. వెంటనే కమిషనర్ అమ్రపాలి పెండింగ్ లో వున్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, ప్రవీణ్



ముదిరాజ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమం

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైనుపాక అందుకు తండా చల్లగరిగే అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సోమవారం రోజున పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద తెలిపారు, ఈ సమావేశాలకు ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ జయప్రద పాల్గొని మాట్లాడుతు పోషణ మాస ఉత్సవాలు ముగింపు వేడుకలను అంగన్వాడీ కేంద్రం కింద నాలుగు సెంటర్లకు ఎల్ఈడి టీవీలు పెయింటింగ్ వేయించడం ఇంకుడు గుంతలు నిర్మించడము, పోషణ వాటికలు ఏర్పాటు చేసినందున ఈ నాలుగు కేంద్రాలలో స్టేట్ అధికారులు వీడి



యో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించడం జరిగింది తల్లులు పిల్లలు టీవీలో వస్తున్న ఆటలు పాటలు అక్షరాలను వీక్షిస్తూ చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఒక పాపకు అక్షరాభ్యాసం చేసి బతకమ్మ సంబరాలను కూడా ప్రారంభించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో సుజాత కరుణ కస్తూరి సుభద్ర అలాగే 30 మంది టీచర్స్, కార్యదర్శి విష్ణువర్ధన్, ఏ ఈ ఓ సుమంత్, పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

## అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్

**మొగుళ్ల పెల్లి, నేటిధాత్రి :**
అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 48 సంవత్సరాలు పూర్తి చేసుకుని 49 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగిందని. జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్ళపల్లి మండల కేంద్రంలో %ూూ% మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేయడం జరిగింది. అలాగే మొగుళ్ళపల్లి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బండారు కుమార్ పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలతో పాటు మహనీయుల సిద్ధాంతాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు దళితులైన %ాజ,ాా, దీజ% మైనారిటీల కులాల వారు సంఘటితంగా ఏకం కావాలన్నారు అలాగే 1976లో అంబేద్కర్



సంఘం ఏర్పడిందని , నేటి వరకు 48 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని చెప్పారు. లి48వ వార్షికోత్సవ సభలో పాల్గొన్నామని చెప్పారు. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రకారం కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి రాజ్యాధికారం చేపట్టాలని కోరారు. నిమ్న జాతి అభివృద్ధి చెందుటకు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రాయకుంటే మన బతుకులు దారుణంగా ఉండేవని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతదేశ ప్రజలపై ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు రేణుకుంట్లచందర్ మండల నాయకులు బండారి రామస్వామి, నేర్పటి శ్రీనివాస్, శనిగరపు రామస్వామి,, , మొగుళ్ళపల్లి గ్రామ శాఖ కోశాధికారి బండారి కుమార్, మొగుళ్ళపల్లి గ్రామ ఉపాధ్యక్షులు బండారి సదా రాజు ,గోనెల రమేష్, గొల్లపల్లి శ్రీనివాస్, వీరస్వామి, బొచ్చు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీసులను సన్మానించిన ఏసీపీ

**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో లోక్ అదాలత్ లో కరీంనగర్ జిల్లాలోనే 471 పెండింగ్ కేసులను పరిష్కరించడంలో సఫలీకృతులైన జమ్మికుంట పోలీసులను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి పట్టణ సీఐ రవితోపాటు, ఎన్ మోహన్ హెచ్ సి , వి. శ్రీనివాస్ హెచ్ సి, బి మల్లయ్య పిసి ,ఆర్ అశోక్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి మాట్లాడుతూ గత కొద్ది మాసాలుగా జమ్మికుంట పట్టణ తో పాటు పరిసర ప్రాంతాలలో జరిగిన కేసుల విషయంలో పెండింగ్లో ఉన్న వాటిని లోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు సదరు ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి రాజీ కుదిరించడంలో



చాకచక్యంగా వహించిన జమ్మికుంట పోలీసుల పనితీరుపై అభినందనలు వ్యక్తం చేశారు.
ప్రజలందరూ ఎలాంటి విద్వేషాలకు గురికాకుండా కలిసి ఉండి సమన్వయంతో ముందుకు పోవాలని ఆయన సూచించారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం

**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
ప్రతి నియోజకవర్గ కేంద్రంలో, పాత తాలూకా కేంద్రాలో పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండశ్రీశైలం అన్నారు. చండూరు మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రాలు గ్రామాలకు కమిషన్ దారులు, దళారులుప్రవేశించి ప్రారంభంలో ఉన్న ధరను గుంటూరు పత్తి కొనుగోలు కమిషన్ దారులు సిండికేట్ అయ్యి, 7400రూపాయల,5,500 వరకుదర తగ్గించారని అన్నారు. తేమ పేరుతో అదనంగా 10నుండి 15 కిలోల తూకంవేస్తున్నారని,గ్రామాలలోఇంకా అదనంగా తూకంజోకుతూధరను పడగొడుతు, రైతులనుదోపిడీ చేస్తున్నా



రని ఆయన అన్నారు. పెరుగుతున్న మేస్త్రి మామూలు, లేబర్ చార్జీలు పెరుగుతున్నందువలన రైతు మీద భారం పడుతుందని ఆయన అన్నారు. దోపిడీదారుల నుండిరైతాంగాని కాపాడాలంటేవెంటనేప్రతి నియోజకవర్గంలోసీసీఐ కొనుగోలు కేంద్రంఏర్పాటుచేసి,మధ్య దళారుల నుండి రైతాంగాన్ని రక్షించాలని ఆయన ప్రభుత్వానికికోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్,సిఐటియు సీనియర్ నాయకులుచిట్టి మల్ల లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లును, గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**కరకగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నూతన సిసి రోడ్లను మరియు నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించిన పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులతో ప్రజల సమక్షంలోని మాట్లాడి ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారంటీ పథకాల ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు అలాగే పంచాయతీలలో నీటి సరఫరా గురించి కరెంటు సమస్యల గురించి ఇరిగేషన్ సమస్యలను అధికారుల దృష్టిలోకి తెచ్చి వారంలోగా అన్ని



సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు పథకం మరియు కొత్త రేషన్ కార్డులు ప్రారంభం కాన ఉందని అందరు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎస్సై సుధాకర్

## వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల అందజేత

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకను పురస్కరించుకొని కళాశాల మరియు పాఠశాలలో వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక కొముర య్య భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి ఎస్ ఐ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహనీయుల చరిత్రలను చదవాలని, మంచి సమాజం కోసం



పాటుపడాలని విద్యార్థులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా కంటే చదువుల్లో పోటీ పడి ఉన్నత స్థాయిలో వుండాలని కోరారు. విద్యార్థులు, యువకులు గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రైజ్ మనీతో పాటు బహుమతులను అందజేశారు. మంచి కార్యక్రమాలు నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు క్యాతరజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పోతుల పవన్,ఓద్దులసాకేత్ రెడ్డి, కొమ్మెర రమేష్ చారి, రాజుల శివ, గోలి లావణ్య, గడ్డం స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్సులో ప్రయాణిస్తూ.. గుండెపోటుతో వ్యక్తి మృతి..

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
హైదరాబాద్ నుండి రాయచూర్ వెళ్తున్న కర్ణాటక యాదగిర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి గుండెపోటుకు గురై బస్సులోనే ప్రాణాలోదిలాడు. ఈ ఘటన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. అది గమనించిన తోటి ప్రయాణికులు జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స నిర్వహించే సమయంలో మృతి చెందాడని తోటి ప్రయాణికులు తెలిపారు. మృతుడి వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా హన్వాడ మండలం బుద్ధారం



గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు..

# రైల్వే స్టేషన్‌ను శుభ్రం చేసిన మున్సిపల్ కార్మికులు



**జమ్మికుంట, నేటిధాత్రి :**
స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు రైల్వే స్టేషన్ ను శుభ్రం చేశారు. రైల్వే స్టేషన్ ముందు భాగంలో ఉన్న పార్కింగ్ స్థలంతో పాటు ప్లాట్ఫారం నెంబర్ 1 2 లో ఉన్న చెత్తాచెదారాన్ని మొత్తం తీసివేసి శుభ్రం చేశారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల చెత్తాచెదారం ను తీసివేయడంతో పాటు పచ్చదనం పరిశుభ్రత పై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓదేలు, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మిగతా అన్ని జిల్లాల మున్సిపాలిటీతో పోటీపడేందుకు జమ్మికుంట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అదేవిధంగా ఇంటిలో ఉన్న చెత్తాచెదారాన్ని బయటపరవేయకుండా తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేసి మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అప్పగించాలని సూచించారు. ప్రస్తుత సీజన్లో డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయని అలాంటి వ్యాధులు రాకుండా ఉండేందుకు ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు డిగ్రీ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మిలీనియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**జమ్మికుంట, నేటిధాత్రి :**
బతుకమ్మ పండుగ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిన్నారులు ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ముందస్తు బతుకమ్మ వేడుకలలో పాల్గొని తీరొక్క పూలతో సర్వాంగ సుందరంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వస్త్రాలను ధరించి చిన్న పెద్ద బేధం లేకుండా బతుకమ్మ పాట పాడుతూ నృత్యాలు చేస్తూ వేడుకలను కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మూసి పట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులలో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించే విధంగా పాఠశాలలో తెలంగాణ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, చిన్నారుల తల్లిదండ్రులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకలో పాల్గొని విజయవంతం చేశారని పేర్కొన్నారు.

# నూతన తహసీల్దార్ కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**వీణవంక,( కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన గుర్రం శ్రీనివాస్ తహసీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన కార్యక్రమం భాగంగా తహసిల్దార్‌ని మర్యాదపూర్వకంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, ఆధ్వర్యంలో నాయకులంతా కలిసి శాలువాతో సత్కరించి మండల అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజల సమస్యలు మీ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్క సమస్య పరిష్కారం చేసి వారికి సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వద్దేపల్లి కొమురయ్య, నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, నాయకులు కంకణాల జగదీష్ రెడ్డి,నాగిడి రాంరెడ్డి, కండే మహేందర్, కొలిపాక మల్లయ్య,గెల్లు కొమురయ్య,తదితరులు పాలుగొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘం

## సర్వసభ్య సమావేశం వాయిదా..



**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ సమావేశాన్ని సోమవారం నిర్వహించగా ఈ సమావేశానికి సరిపడ పాలకవర్గంలోని కోరం రాకపోవడంతో అలాగే సంఘ సభ్యులు రాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని అలాగే తదుపరి తేదీని పాలకవర్గం నిర్ణయం మేరకు అతి తక్కువ సమయంలో తెలుపుతామని సీఈవో ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు సీమంతాలు



**జైపూర్, నేటిధాత్రి:**
మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జైపూర్ లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్య నారాయణ గౌడ్ గర్భిణీ బాలింతలకు ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని,పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఏసిడిపిఓ శ్రావణి గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత అంగన్వాడి సెంటర్లో అందించే సదుపాయాల గురించి అలాగే కౌమార దశ బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి ఒక శిశువుకి తన మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గర్భిణీ బాలింతలకు సూచించారు. పోషణ మాసం కార్యక్రమం ఉద్దేశం గురించి వివరించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రేమల పిల్లలు,పెద్దలు పాటించాల్సిన పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు,పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పోషణ మాసం గురించి ప్రతిజ్ఞ తీసుకోవడం అలాగే రకరకాల ఆరోగ్యకరమైన ఫుడ్ ఐటమ్స్ ని ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్,ఏసిడిపిఓ శ్రావణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత,పాఠశాల హెచ్ఎం ప్రేమల,పంచాయతీ కార్యదర్శి ఉదయ్, అంగన్వాడి టీచర్లు,వివో సభ్యులు లబ్ధిదారులు గర్భిణీ బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

# 24 గంటలు వైద్య సేవలు బంద్ చేసిన ఆర్ఎంపీలు, పీఎంపీలు గ్రామీణ వైద్యులు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం రోజున 24 గంటలు వైద్య సేవలు నిలిపివేయగా, దీనికి మండలంలోని అన్ని మెడికల్ షాప్ లు సంపూర్ణ మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో అధ్యక్షుడు సుంకరపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి



పెంట రంజిత్ కుమార్ ల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ హాజరై , ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో చికెన్ గున్యా, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు విజృంభిస్తుండగా రోగి నాలుగైదు రోజులు సొంత వైద్యం చేసుకుని వ్యాధి తీవ్రత ఎక్కువ అయిన తర్వాత ఆర్ఎంపీని సంప్రదించి జ్వరం ఎన్ని రోజుల నుండి వస్తుందో తెలపకుండా నిజం దాచిపెట్టి ప్రాథమిక చికిత్స చేయించుకుంటున్నారని, అయితే ఆర్ఎంపీలు కూడా కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేసి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళమని తెలుపుతుండగా, రోగి నిర్లక్ష్యం కారణంగా వ్యాధి తీవ్రత ఎక్కువై అనుకొని ప్రమాదాలకు గురవుతున్నాడని , ఈ క్రమంలో ఆర్ఎంపీ వాళ్లనే రోగి ప్రమాదని గుర్తెనట్లు నిందలు వేస్తున్నారని పేర్కొన్నారు. అయితే గ్రామాలలో నిరుపేదలకు లాభాపేక్ష లేకుండా ప్రాథమిక చికిత్సను అందిస్తూ వైద్య సేవలు చేస్తున్నామని, ఆర్ఎంపీల వ్యవస్థ పూర్వకాలం నుండి కొనసాగుతుందని, ఆర్ఎంపీలు లేని గ్రామాలు ఉండవని, వారి సేవలు ప్రజలకు అనివార్యమని, వారి యొక్క ఆవశ్యకతను గుర్తు చేశారు. అందువల్ల ఆర్ఎంపీ పీఎంపీలకు ప్రభుత్వం శిక్షణ ఇప్పించి చట్టబద్ధత కల్పించాలని, అధికారులు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఆడెపు సంపత్, సహాయ కార్యదర్శిలు గొల్లపల్లి సంతోష్ గౌడ్, కోతుల రవీందర్, మ్యాదరి నరేష్, మండల గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజయ్య గౌడ్, కోశాధికారి మాచర్ల ఓదెలు, సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్, నరేంద్ర చారి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతిపత్రం



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి :**
ఓదెల మండలం జీలకుంట గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వినాయక, దుర్గామాత విగ్రహాలను స్థాపించి ఉత్సవాలు జరుపుకునే స్థలాన్ని ఇటీవల ఆకునూరి రాజయ్య ఆక్రమించుకొని ఆటంక పరుస్తున్న విషయమై గ్రామంలోని కాలనీకి చెందిన పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఆటంక పరుస్తున్న వ్యక్తిపై చర్యలు గైకొనాలని కోరుతూ స్థానిక నివాసులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని అంబేద్కర్ కాలనీ కూడలిలోని సర్వే నంబర్ 563/2 లో గత 30 సంవత్సరాలుగా రేకుల షెడ్డు వేసుకొని ఉత్సవాలను నిర్వహిస్తున్నామని ,అయితే కాలనీకి చెందిన ఆకునూరి రాజయ్య ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి తమను ఆటంక పరుస్తున్నారని ఇట్టి విషయమై స్థానిక రెవెన్యూ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. అతను ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేయడమే కాకుండా కాలనీవాసులు స్వచ్ఛందంగా ఉత్సవాల కొరకు నిర్మించుకున్న రేకుల షెడ్డును కూల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ,దీనిని నిరోధించడానికి చర్యలు చేపట్టవలసిందిగా వారు వినతిపత్రంలో కోరారు. జీలకుంట గ్రామంలో అంబేద్కర్ కాలనీ కూడలిలో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాన్ని నిరోధించాలని, ప్రభుత్వ భూమిని కాపాడి సామాజిక అవసరం కోసం కాలనీవాసులు వినియోగించు కునేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలిసిన వారిలో బిజెపి నాయకులు చర్లపల్లి రాజు గౌడ్, రౌతు జలపతి, బంగారి లింగయ్య, ధార సతీష్, ఆరెల్లి చేరాలు, బంగారి సారయ్య భోంగొని తిరుపతి గౌడ్, ధార విజేందర్ గోపగాని సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి :**
తెలంగాణలో ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ,దసరా పండుగ వేడుకలు దుగ్గొండి మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శవాణి పాఠశాలలో ముందస్తుగా జరుపుకున్నారు. ఆడబిడ్డల ఆటపాట రంగురంగుల హరివిల్లుల అందమైన సుగంధాల సువాసనలు విరజిల్లే అందాల పూలను ఒక పాత్రలో పేర్చి విద్యార్థులు తమ ఆనందాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్రవ్యాప్తంగా తీరొక్క పూల పండుగగా జరుపుకుంటారని ఇది ఆడ పడుచుల పండగ అని పేర్కొన్నారు. అలాగే గౌరమ్మను పసుపు కుంకుమ పూలు, పండ్లు పలహారాలతో పూజించే ఈ పండుగను ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కాకుండా దేశ విదేశాలలో కూడా ఈ పండుగను జరుపుకుంటున్నారని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులు చదువుతోపాటు సాంప్రదాయమైన పండుగలను పండుగ వివరాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ రవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల డివిజన్ జైపూర్ సెక్షన్‌లోని కుందారం, వేలాల గ్రామాల్లో విద్యుత్ శాఖ ఉత్తర్వుల మేరకు సంబంధిత సిబ్బందితో కలిసి అధికారులు పొలంబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు పొలాల్లో ఉన్న రైతుల వద్దకు వెళ్లి పలు సలహాలు సూచనలు చేసి విద్యుత్ వాడకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జైపూర్ సెక్షన్ ఏఈ మనోహర్ మాట్లాడుతూ విద్యుత్ మోటార్ల కోసం అమర్చిన స్టార్టర్ డబ్బాలు,విద్యుత్, విద్యుత్ తీగలు వర్షా ప్రభావంతో తడిసి ఉన్నప్పుడు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కరెంటు లైనులో సమస్య ఏర్పడి విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. మోటార్లకు కెపాసిటర్ల ఆవశ్యకతను తెలియజేసి కెపాసిటర్లు బిగించి నాణ్యమైన విద్యుత్ సరఫరాని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ షేక్ సైపుద్దీన్,ఫోర్ మెన్ జావీద్,లైన్ ఇన్స్పెక్టర్ శంకర్,లైన్ మెన్ పరమేశం,జేఎల్ఎం వెంకటేష్,రైతులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఈ గా పదవి విరమణ పొందిన పులిపాటి వెంకటేశ్వరావు

## సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం గుప్తా ఫంక్షన్ హాల్ నందు పంచాయతీరాజ్ లో డిప్యూటీ డిఈగా పదవి విరమణ పొందిన పులిపాటి వెంకటేశ్వరావు సన్మాన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవ రెడ్డి భద్రాచలం డి ఈ మణుగూరు డిఈ ఖమ్మం ఎ స్సీ, బూర్గంపాడు తాసిల్దార్ మణుగూరు తాసిల్దార్ మండల నాయకులు ఎండి నవాబ్ , భీమవరపు వెంకటరెడ్డి ,అరికెల తిరుపతి రావు కృష్ణ భోగాల శ్రీనివాస్ రెడ్డి పట్టణంలో ఉన్న ప్రముఖులు చుట్టాలు బంధువులు ఆత్మీయులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలతో పూలదండలతో ఘనంగా సత్కరించారు వారి శేష జీవితం చక్కగా ముందుకు సాగిపోవాలని ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రజాక్షేత్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని పట్టణ ప్రముఖులు కొనియాడారు.

# మతోన్మాద బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలి

## పలిమల మండలం ప్రథమ మహా సభలో పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు.



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని దేశాభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. సోమవారం రోజున పలిమల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ పలిమల మండల ప్రథమ మహాసభలు జరిగాయి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సూదుల శంకర్ జెండా ఆవిష్కరణ చేశారు. సిపిఎం పార్టీ మండల ప్రథమ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై బందు. సాయిలు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజా ప్రయోజనాలకు దేశ అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందనీ, బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు ఆదివాసులు కార్మికులు పేద ప్రజలపై అమానుషమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రజలలో ప్రేరేపిస్తుందని అటువంటి బిజెపి విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు, అదేవిధంగా బిజెపి గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు, యుపిఏ 2 గవర్నమెంట్ లో సిపిఎం పార్టీ కృషితో అటవీకుల చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని అదేవిధంగా ఉపాధి హామీ చట్టం ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళుతుండగా పనిగ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేద ప్రజల ఆకలిని తీర్చిందని అటువంటి చట్టాన్ని బడ్జెట్లో కోతలు విధిస్తూ బిజెపి పేద ప్రజల కడుపు కొడుతుందని ఆయన మండిపడ్డారు, ప్రభుత్వంలో ప్రభుత్వాధికారులలో జవాబుదారితనాన్ని పెంచడానికి అవినీతి అక్రమాలను జరగకుండా నిరోధించడానికి సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన ఘనత సిపిఎం పార్టీది అని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆత్కూరి శ్రీకాంత్ పార్టీ మహాసభలను ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్, పార్టీ సభ్యులు పాగే పొట్టయ్య, పెద్ద శేఖర్, అనపర్తి.బాలక్క, మూసాకి బిలంద్, గుమ్మడి భీమయ్య ప్రతినిధులు పరిశీలకులు తదితరులు ఈ మహాసభలలో పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

## బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాబు అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ లోని 9 వ వార్డ్‌లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ బాబు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యకర్తలకు ప్రమాద బీమా ప్రవేశపెట్టారని అన్నారు. అందులో భాగంగానే ఎవరైనా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ సభ్యత్వం, ప్రమాద బీమా కలిగి ఉండి అనారోగ్యంతోనైనా, ప్రమాదంతోనైనా మరణించినా సరే ప్రమాద బీమా వర్తిస్తుందని, భీమ చెక్కును కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సైతం ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పారుపల్లి తిరుపతి, నాయకులు బడికల సంపత్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల మత రహిత సమాజంకై పోరాడుదాం

## ఇర్ప రాజేష్ పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుల నిర్మూలన సదస్సులో బాగంగా సోమవారం గుండాల మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు భాస్కర్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఇరప రాజేష్ హాజరై మాట్లాడుతూ కుల పీడనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని, కుల మత భేదం లేని సమ సమాజం రావాలని, కులరక్కసిని కూలదోయాలని ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు అనేకమంది మహాత్మ జ్యోతి బాపులే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని, నేడు బిజెపి మోడీ ప్రభుత్వం మనువాదాన్ని పెంచి పోషించి ప్రజల మధ్యలో చిచ్చు పెడుతుందని, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను రైతులను కట్టు బానిసలుగా మార్చి వేస్తుందని అలాగే దేశంలోని యావత్సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు, ఈ కులమతాలకు మరియు కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిద్దార్థ,సందీప్,నితిన్, సాప్య,దివ్య, అఖిల,ఆశన్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ విగ్రహానికి భూమి పూజ చేసిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**నెక్కొండ, నేటిధాత్రి:**
మండలంలోని చంద్రుగొండ గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న బతుకమ్మ విగ్రహం ప్రతిష్టాపన కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమానికి నర్సంపేట పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రుగొండ గ్రామాన్ని బంగారు కొండగా ఇందిరమ్మ రాజ్యంలో తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో చంద్రుగొండ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. తన తల్లిదండ్రుల పేరిట బతుకమ్మ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి , గొల్లి సుబ్బారెడ్డి,మాజీ జెడ్పిటిసి బక్కి కవిత, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సింగం ప్రశాంత్, నరేష్, తంశెట్టి సాంబయ్య, గోక అనిల్, దాసరి సంపత్ ,వడ్డే సురేష్, భక్తి కుమారస్వామి, కట్టయ్య, చిన్న మల్లారెడ్డి, మహేందర్, చిన్నారి, సురేష్ పొదిల, పొకల మునీశ్వర్, గ్రామ మహిళా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆవాల మణెమ్మ చిరస్మరణీయురాలు

## మాజీ మంత్రివర్యులు గుండె విజయ రామారావు





**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామం మాజీ ఎంపిటిసి ఆవాల మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం రోజున సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎంతో గ్రామానికి సేవ చేసిందని ఆమె ఎంపీటీసీ పదవి చేసినప్పుడు గ్రామ అభివృద్ధి జరిగిందని ఆమె చనిపోయిన తర్వాత కూడా ఆమె శరీరాన్ని ఆమె కోరిక మేరకు మెడికల్ కాలేజీకి అందియడం ఎంతో సంతోషకరమని ఆయన కొనియాడారు ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి కోల్పోవడం చాలా బాధాకరమని ఆమె ఆత్మ శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ పుర పాలక సంఘం మాజీ మేయర్ గుండ ప్రకాష్ రావు,మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి ,మాజీ జెడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి , హమాలి వర్క్స్ యూనియన్ ప్రెసిడెంట్ సామ్రాజ్యం, మాజీ ఉపసర్పంచ్ రామగుండం రాజ్ కుమార్, కాసర్ల సుధాకర్, సల్పాల సమ్మయ్య, కళాకారులు రామంచ భారత్ ,ఆనంద్ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణమూర్తి ఉద్యోగ విరమణ వేడుకలు



**పరకాల, నేటిధాత్రి :**
ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన నన్నపురాజు కృష్ణమూర్తి సేవలు మరువలేనివని వక్తలు అన్నారు. వరంగల్ ఎనుమాముల బాలాజీ నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కృష్ణమూర్తి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి గోపీచంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,పుర ప్రముఖులు, బంధు,మిత్రులు హాజరై కృష్ణ మూర్తి,జయశ్రీ దంపతులను పూలమాలలు,శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయ విధి నిర్వహణలో ఉత్తమ సేవలను అభినందిస్తూ సన్మాన ప్రశంస పత్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డ్రాయింగ్ మాస్టర్‌గా ఉపాధ్యాయ వృత్తి లో ప్రవేశించి సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొంది 35 సంవత్సరాలు అత్యుత్త మ సేవలు అందించారని అన్నారు. పరకాల ఎంఎల్ఓ గా 12 సంవత్సరాలు, డైట్ లెక్చరర్‌గా 6 సంవత్సరాలు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, జయశ్రీ దంపతులు,సీనియర్ ఉపాధ్యాయులు రమేష్, ఖాజా బాబా,మహేందర్, మయూరి,రిటైర్డ్ ఉపాధ్యాయులు రఘుపతి రెడ్డి,విజయ జ్యోతి,సునీత, శ్రీనివాస్,వెంకటేష్,జర్నలిస్ట్ మిత్రులు బలేరావు బాబ్జీ, నేరెళ్ల పరుశురాములు, తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొడెపాక భాస్కర్,బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు బొచ్చు కుమార్, బొచ్చు రవి,జితేందర్,గొట్టె రమేష్ లక్క సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొంతు రాంమోహన్ మాతృమూర్తి భౌతికకాయాని నివాళులర్పించిన ఎంపీ



**హైదరాబాద్ , నేటిధాత్రి :**
హైదరాబాద్ మహానగర మాజీ మేయర్ బొంతు రాంమోహన్ మాతృమూర్తి కమలమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ చర్లపల్లి రెడ్డి కాలనీలోని రాంమోహన్ నివాసంలో ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కమలమ్మ కుమారుడు రాంమోహన్,భర్త వెంకటరెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీ రవిచంద్ర పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. కమలమ్మ అంతిమయాత్రలో ఎంపీ రవిచంద్ర మాజీ ఎమ్మెల్సీ కే.ప్రభాకర్,తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఎర్రా నాగేందర్,ఆకుల రజిత్,ఊసా రఘు తదితరులతో కలిసి పాల్గొన్నారు.






# హెజ్బొల్లాకు మరో షాక్

- ఇజ్రాయెల్ దాడిలో సెంట్రల్ కౌన్సిల్ డిప్యూటీ హెడ్ మృతి
- ఇరాన్ గూఢచారి ఇచ్చిన సమాచారంతోనే నస్రల్లా హత్య
- హెజ్బొల్లా కొత్త అధిపతిగా హాషీమ్ సఫీద్దీన్!



**జెరూసలేం, నేటిధాత్రి:** లెబనాన్ తీవ్రవాద సంస్థ హెజ్బొల్లాకు మరో భారీ షాక్ తగిలింది. ఇజ్రాయెల్ దాడిలో మరో కీలక నేత మృతిచెందాడు. శనివారం తాము జరిపిన దాడిలో హెజ్బొల్లా సెంట్రల్ కౌన్సిల్ డిప్యూటీ హెడ్ నబిల్ కౌక్ హతమైనట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. హెజ్బొల్లా కూడా కౌక్ మృతిని ధ్రువీకరించింది. గత వారం రోజుల్లో ఇజ్రాయెల్ దాడిలో సంస్థ చీఫ్ నస్రల్లా సహా ఏడుగురు టాప్ కమాండర్లు మృతిచెందారు. అయితే ఆదివారం కూడా బీరుట్‌లో మరో లక్షిత దాడిని జరిపినట్టు ఇజ్రాయెల్ మిలటరీ ప్రకటించింది. అలాగే యెమెన్‌లోని హౌతీ స్థావరాలపైనా దాడులు చేసినట్టు తెలిపింది. ముఖ్యంగా హూడెయిడా పోర్టు సిటీలో పవర్ ప్లాంట్లు, సీపోర్టు లక్ష్యంగా వైమానిక దాడులు చేసినట్టు వెల్లడించింది.

## నస్రల్లాను ఎలా హతమార్చారంటే?

హెజ్బొల్లా అధినేత హసన్ నస్రల్లాను లక్షిత దాడుల్లో ఇజ్రాయెల్ దళాలు చంపడం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఒక ఇరానీ గూఢచారి ఇచ్చిన సమాచారాన్ని నిర్ధారించుకునే ఇజ్రాయెల్ వాయుసేన పక్కా ప్రణాళికతో అండర్‌గ్రౌండ్ బంకర్‌లో ఉన్నప్పటికీ అతడిని హతమార్చినట్టు ఫ్రెంచ్ వార్తాపత్రిక లే పారిసియన్ తెలిపింది. బీరుట్‌లోని ఒక భవనంలో ఉపరితలానికి 60 అడుగుల కింద ఉన్న అండర్‌గ్రౌండ్‌లో అగ్రనేత సమావేశమవుతున్నట్టు ఇజ్రాయెల్‌కు సమాచారం వచ్చిందని ఆ పత్రిక తన కథనంలో పేర్కొంది. ఈ దాడిలో ఇజ్రాయెల్ వాయుసేన సుమారు 80 టన్నుల పేలుడు పదార్థాలతో పాటు బంకర్లను సమూలంగా ధ్వంసం చేసే 85 'బంకర్–బస్టర్' బాంబులు (ఒక్కొక్కటి 907 నుంచి 1814 కేజీల బరువు) వినియోగించింది. ఇవి ఆరు మీటర్ల కాంక్రీట్ లేదా 30 అడుగుల భూమి లోపలి వరకు పోయి విధ్వంసం సృష్టించగలవు. ఇంటెలిజెన్స్, మిలటరీని సమన్వయం చేసుకుంటూ ఆ దేశ 69 స్క్వాడ్రన్ వాయుసేన బృందం నస్రల్లాను హతమార్చే ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించింది.

## హెజ్బొల్లా చీఫ్‌గా హాషీమ్ సఫీద్దీన్!

హెజ్బొల్లాకు 32 ఏండ్లుగా సారథ్యం వహిస్తూ వచ్చిన నస్రల్లా మరణంతో అతని వారసునిగా హాషీమ్ సఫీద్దీన్‌ను ఎంపిక చేయవచ్చునని భావిస్తున్నారు. శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇతను కూడా నస్రల్లాతో మరణించినట్టు తొలుత వార్తలొచ్చాయి. అయితే తర్వాత అది నిజం కాదని నిర్ధారణ అయ్యింది. 1964లో జన్మించిన సఫీద్దీన్ మిలటరీ ఆపరేషన్లలో ఆరితేరిన వ్యక్తి. ఇస్లాం మత ప్రవక్త మహమ్మద్ సంతతని సూచించేలా నల్లటి తలపాగాను ధరించి మతగురువుగా కన్పిస్తాడు. ప్రస్తుతం హెజ్బొల్లా రాజకీయ వ్యవహారాలు చూస్తూ జిహాద్ కౌన్సిల్ గ్రూపుల సభ్యునిగా ఉన్న సఫీద్దీన్.. నస్రల్లా కజిన్ కూడా. 2017లోనే ఇతడిని అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది. నస్రల్లా కూడా ఇతనికి సంస్థలో వివిధ హోదాలు కట్టబెట్టి అతడిని నేతగా తయారు చేశారు. అతని భౌతిక తీరు, ప్రవర్తన కూడా నస్రల్లాను పోలి ఉంటుంది. అతను తరచూ చేసే ప్రకటనలు పాలస్తీనా అనుకూల, హెజ్బొల్లా విధానాలను స్పష్టం చేసేవి. 2020లో వివాహమైన అతని కుమారుడు రిదా అదే ఏడాది బాగ్దాద్‌పై అమెరికా జరిపిన వాయుసేన దాడిలో మరణించాడు. 2006లో ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా నస్రల్లా అజ్ఞాతంలోకి వెళ్లగా, సఫీద్దీనే సంస్థ కార్యక్రమాలకు ప్రతినిధిగా హాజరయ్యేవాడు.

## పటిష్ఠ నిఘా వ్యవస్థ

నిఘా వ్యవస్థలు అందిస్తున్న కీలక సమాచారం లెబనాన్‌లో ఇజ్రాయెల్ లక్షిత దాడులకు ఎంతో ఉపయోగపడుతున్నట్టు న్యూయార్క్ టైమ్స్ కూడా పేర్కొంది. ఇజ్రాయెల్ ఇదంతా గత కొన్ని ఏండ్లుగా అమలు చేస్తున్న పక్కా ప్రణాళిక వల్లే సాధ్యమైంది. హెజ్బొల్లా వ్యూహాలు, నేతల కదలికలను ఎప్పటికప్పుడు నిఘా వర్గాల ద్వారా సేకరిస్తున్నది. ఇజ్రాయెల్ సిగ్నల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 8200 ద్వారా అత్యాధునిక సైబర్ టూల్స్‌ను వినియోగిస్తూ హెజ్బొల్లా సెల్‌ఫోన్లు, దాని కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగిస్తూ ఉంది. వీరు తమకు వస్తున్న సమాచారాన్ని తక్షణం ఇజ్రాయెల్ ఆర్మీ, వాయు సేనకు పంపించేలా ఏర్పాట్లు చేసుకున్నారు.



# బయానిక్ ఐతో అంధులకు చూపు

- జంతువుల్లో విజయవంతమైన పరీక్షలు
- మనుషుల్లో సక్సెస్ అయితే అంధత్వానికి

**మెల్‌బోర్న్, నేటిధాత్రి:** అంధులకు తిరిగి చూపు తెప్పించడంలో పరిశోధకులు కీలక ముందడుగు వేశారు. ఆస్ట్రేలియాలోని మోనష్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ప్రపంచంలోనే మొదటి 'బయానిక్ ఐ'ని అభివృద్ధి చేశారు. 'గెన్నరిస్ బయానిక్ విజన్ సిస్టమ్'గా పిలుస్తున్న ఈ సాంకేతికత జంతువుల్లో విజయవంతమైంది. మనుషుల్లో విజయవంతమైతే చూపును కోల్పోయిన కోట్లాది మంది తిరిగి తమ దృష్టిని పొందవచ్చు. చికిత్స లేని అంధత్వానికి పరిష్కారం చూపడంలో ఈ సాంకేతికత విప్లవాత్మకంగా మారనుంది. దశాబ్ద కాలంగా ఈ సాంకేతికతపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ అధునాతన వ్యవస్థ సాధారణంగా కంటి నుంచి మెదడుకు దృష్టి సమాచారాన్ని చెరవేసే నేత్ర నాడులను దాటి వెళ్లడం ద్వారా పని చేస్తుంది. ఇది నేరుగా మెదడులోని దృష్టి కేంద్రానికి సంకేతాలను పంపుతుంది. దీని వల్ల వినియోగదారుడు దృశ్యాలను చూడటానికి వీలవుతుంది. గొర్రెల్లో ఈ సాంకేతికతను ఉపయోగించినప్పుడు తక్కువ ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో ఈ సాంకేతికతను మనుషులపై ప్రయోగిస్తున్నారు.

## ఎలా పని చేస్తుంది?

వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్, కెమెరాతో కూడిన హెడ్‌గేర్(తలపై ధరించే పరికరం)ను రోగులు ధరించాలి. ఈ మొత్తం సిస్టమ్‌లో చిన్న 9 ఎంఎం ఇంప్లాంట్స్ ఉంటాయి. విజువల్ డాటాను రిసీవ్ చేసుకుని, విశ్లేషించేందుకు వీటిని మెదడులో అమర్చుతారు. ఈ సాంకేతికత ద్వారా చూపును తిరిగి తెప్పించడంతో పాటు నరాల సమస్యలకు పరిష్కారాలు కనుక్కోవాలని పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు. మనిషి కన్ను అందించే 130 డిగ్రీల దృష్టి పరిధి కంటే కాస్త తక్కువగా ఈ కృత్రిమ కన్ను 100 డిగ్రీల వరకు దృష్టి పరిధిని అందిస్తుంది.



# చైనా మహిళకు రెండు గర్భాశయాలు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** వైద్య చరిత్రలోనే ఇది అత్యంత అరుదైన ఘటన. మహిళ కడుపులో రెండు గర్భాశయాలు ఉండడమే వింతైతే.. రెండింటి ద్వారానూ పిల్లల్ని కనడం మరో వింత. చైనాలో సెప్టెంబర్‌లో జరిగిందీ ఘటన. వాయువ్య చైనాలోని షాంగ్జి ప్రావిన్స్‌కు చెందిన మహిళ సెప్టెంబర్‌లో సిజేరియన్ ఆపరేషన్ ద్వారా బాబు, పాపకు జన్మనిచ్చింది. ఇందులో ఎలాంటి వింత లేకపోయినా.. ఆమెకు రెండు గర్భాశయాలు ఉండడం, ఒకేసారి రెండింటి ద్వారానూ ఆమె గర్భం దాల్చడం, ఒకేసారి కవలలకు జన్మనివ్వడం అత్యంత అరుదని వైద్యులు చెప్తున్నారు. ప్రపంచంలో ఇలా 0.3 శాతం మాత్రమే జరుగుతుందని పేర్కొన్నారు. ఆమెలో పుట్టుకతోనే రెండు గర్భాశయాలు ఉన్నాయని, రెండూ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాయని గుర్తించారు. సహజ పద్ధతిలో ఒకేసారి రెండు గర్భాశయాల ద్వారా ఆమె గర్భం దాల్చడం చాలా అరుదని, ఇప్పటి వరకు ఇలాంటివి రెండే రెండు జరిగాయని, అందులో చైనాలో ఇది మొదటిదని వివరించారు. ఎనిమిదిన్నర మాసాల గర్భంతో ఉండగా ఆమె ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చిందని, బాబు 3.3 కేజీలు, పాప 2.4 కేజీల బరువుతో ఆరోగ్యంగా ఉన్నారని, నాలుగు రోజుల అనంతరం దవాఖాన నుంచి డిశ్చార్జ్ చేసినట్టు తెలిపారు.

# సిరియాపై అమెరికా దాడి

- 37 మంది ఉగ్రవాదుల మృతి



**న్యూయార్క్, నేటిధాత్రి:** సిరియాపై అమెరికా జరిపిన దాడుల్లో 37 మంది మిలిటెంట్లు మరణించారు. సిరియా వాయువ్య ప్రాంతంలో ఉగ్రవాద ఇస్లామిక్ స్టేట్ గ్రూప్, అల్ ఖైదా అనుబంధ గ్రూపులు, వారితో సంబంధాలు ఉన్న మిలిటెంట్లపై మంగళవారం రెండు చోట్ల గగనతల దాడులు చేసినట్టు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఆదివారం తెలిపింది. మృతులలో ఇద్దరు సీనియర్ మిలిటెంట్లు కూడా ఉన్నట్టు పేర్కొన్నది. అలాగే ఈ నెల 16న సెంట్రల్ సిరియాలోని మారుమూల అజ్ఞాత ప్రదేశంలో ఉన్న ఐఎస్ శిక్షణా శిబిరంపై పెద్దయెత్తున వైమానిక దాడులు చేసినట్టు తెలిపింది. ఆ దాడిలో నలుగురు సీనియర్ నేతలు సహా 28 మంది తీవ్రవాదులు మరణించినట్టు పేర్కొన్నది. తమ ప్రయోజనాలకు, అమెరికా మిత్రదేశాలు, భాగస్వాములకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించే ఐసిస్‌ను అదుపుచేయడానికే ఈ వాయుసేన దాడులు జరుపుతున్నామని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది.

# నాసా రెస్క్యూ మిషన్ విజయవంతం



**డేస్క్, నేటిధాత్రి:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకుపోయిన ఇద్దరు వ్యోమగాములు సునీతా విలియమ్స్, బారీ విల్‌మోర్‌లు త్వరలోనే భూమికి చేరనున్నారు. వారిని తీసుకొచ్చేందుకు స్పేస్–ఎక్స్ చేపట్టిన ప్రత్యేక మిషన్ విజయవంతమైంది. స్పేస్ ఎక్స్ పంపిన క్రూ–9 స్పేస్‌క్రాఫ్ట్ ఐఎస్ఎస్‌కి చేరింది. ఈ విషయాన్ని స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. డ్రాగన్ స్పేస్ స్టేషన్‌కు చేరినట్లు వెల్లడించారు. ఈ మేరకు వీడియోను పంచుకున్నారు. కాగా, బోయింగ్ సంస్థ ఈ ఏడాది జూన్‌లో చేపట్టిన స్టార్‌లైనర్ స్పేస్ మిషన్ ద్వారా వ్యోమగాములు సునీతా విలియమ్స్ బుచ్ విల్‌మోర్ ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే తిరుగు ప్రయాణంలో బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపం తలెత్తటంతో ఇద్దరు వ్యోమగాములు గత 100 రోజులుగా అంతరక్షింలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ వారిద్దరూ అంతరిక్షంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వీరిని తిరిగి భూమికి తీసుకొచ్చేందుకు స్పేస్ ఎక్స్ ప్రత్యేక మిషన్ చేపట్టింది. ఇందులో భాగంగా శనివారం ఫ్లోరిడాలోని కేప్ కెనవెరాల్ నుంచి క్రూ–9 స్పేస్‌క్రాఫ్ట్‌ను అంతరిక్షంలోకి పంపింది. ఈ లాంచ్‌ప్యాడ్ నుంచి చేపట్టిన తొలి మానవ సహిత స్పేస్‌ఫ్లైట్ ఇదే. నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రాంలో భాగంగా స్పేస్–ఎక్స్ క్రూ–9 స్పేస్‌క్రాఫ్ట్‌ను ఐఎస్ఎస్‌కు పంపింది. ఈ స్పేస్ క్రాఫ్ట్ ద్వారా ఫిబ్రవరి 2025లో వ్యోమగాములు భూమికి తిరిగి రానున్నారు. ఈ స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ క్యాప్సూల్స్ నలుగురు ప్రయాణించొచ్చు. క్రూ మిషన్ కమాండర్‌గా నాసా నిక్ హేగ్, రష్యా రాస్కోస్మోస్ మిషన్ స్పెషలిస్ట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ ఇందులో వెళ్లారు. వచ్చే సమయంలో సునీతా విలియమ్స్, బారీ విల్మోర్‌ని తిరిగి తీసుకువచ్చేందుకు రెండు సీట్స్‌ని ఖాళీగా ఉంచారు.

# నేపాల్‌లో కొనసాగుతున్న వరద బీభత్సం



**నేపాల్, నేటిధాత్రి:** పొరుగు దేశం నేపాల్ లో వరద బీభత్సం కొనసాగుతోంది. శుక్రవారం నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా తూర్పు, మధ్య నేపాల్‌లో ఆకస్మిక వరదలు పోటెత్తాయి. ఈ వరదలకు రాజధాని ఖాట్మండు సహా ఎనిమిది జిల్లాల్లో పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. ఈ జల ప్రళయానికి దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 68 మంది గల్లంతవ్వగా.. వంద మందికిపైగా గాయపడ్డారు. ఇక ఈ వరదలకు భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. వెయ్యికిపైగా ఇళ్లు, రోడ్లు, వంతెనలు దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. భాగమతి నది ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తోంది. దీంతో సమీపంలోని గ్రామాలు పూర్తిగా నీట మునిగాయి. దేశవ్యాప్తంగా 44 జిల్లాల్లో వరదలు బీభత్సం సృష్టించాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడటం లాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా రోడ్లు ధ్వంసమవడంతో.. 39 జిల్లాల్లో రహదారులను అధికారులు పూర్తిగా మూసివేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. దాదాపు 3 వేల మందికిపైగా భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇప్పటి వరకు వెయ్యి మంది వరకు బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# సరికొత్త డివైజ్..

## రాత్రి వేళల్లోనూ సౌరశక్తి ఉత్పత్తి



**సిడ్నీ, నేటిధాత్రి:** సూర్యాస్తమయం తర్వాత సౌరశక్తి ఉత్పత్తిని సుసాధ్యం చేసేందుకు ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్‌వేల్స్ యూనివర్సిటీ పరిశోధకులు ఓ మార్గాన్ని కనుగొన్నారు. రాత్రి వేళల్లో సైతం మన ఇండ్లకు శక్తిని అందించగలిగే సరికొత్త సాంకేతికతను అభివృద్ధి చేయడంతోపాటు ఆ టెక్నాలజీతో రూపొందించిన ఓ పరికరాన్ని పరీక్షించారు. ఈ డివైజ్ అంతరిక్షంలో కూడా ఉపయోగపడుతుందో లేదో అంచనా వేయాలని యోచిస్తున్నారు. థర్మోరేడియేటివ్ విద్యుత్తు ఉత్పత్తి సూత్రంతో పనిచేసే ఈ టెక్నాలజీలో భూమి ఉపరితలం నుంచి వెలువడే ఉష్ణోగ్రతకు, అంతరిక్షంలో ఉండే చల్లదనానికి మధ్య ఉండే వ్యత్యాసాన్ని ఉపయోగిస్తారు. వాస్తవానికి భూమితోపాటు అన్ని రకాల వస్తువుల నుంచి రాత్రి వేళల్లో సైతం ఇన్‌ఫ్రారెడ్ రేడియేషన్ వెలువడుతుంది. ఆ రేడియేషన్‌ను ఈ పరికరం ఒడిసిపట్టి విద్యుత్తుగా మారుస్తుంది. అందుకోసం ఆ డివైజ్‌లో ప్రధానమైన ఓ విడిభాగం ఉంటుంది. అదే సెమీకండక్టర్. రేడియంట్ హీట్‌ను (వికిరణ ఉష్ణాన్ని) ఉపయోగించుకోగలిగేలా ప్రత్యేకంగా రూపొందించిన ఈ సెమీకండక్టర్ భూమి నుంచి పరారుణ కాంతి రూపంలో వెలువడే శక్తిని సంగ్రహించి విద్యుత్తుగా మారుస్తుంది. తద్వారా ఆ పరికరం రాత్రి వేళల్లో సైతం సౌరశక్తిని ఉత్పత్తి చేయగలుగుతుందని యూఎన్ఎస్‌డబ్ల్యూ పరిశోధకుల బృందం సారథి నెడ్ ఎకిన్స్ డ్యూక్స్ తెలిపారు.







# రాంచరణ్ ఫ్యాన్స్‌కు పండగే

రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ రా మచ్చా మచ్చా ప్రోమో నెట్టింట వైరల్ అవుతుండగా.. తాజాగా లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. రాంచరణ్ స్టైలిష్ డ్యాన్స్‌తో అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇవ్వబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. ఎస్ థమన్ చెప్పినట్టుగా ఈ సాంగ్‌తో రాంచరణ్ అభిమానులను థ్రిల్ చేయడం పక్కా అని తెలిసిపోతుంది. గేమ్ ఛేంజర్ నుంచి ఇప్పటికే విడుదల చేసిన జరగండి జరగండి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 20న విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సందడి చేయనున్న గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో కథానుగుణంగా రాంచరణ్ తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# దేవుడిని

## రాజకీయాల్లోకి లాగకండి


BREAKING NEWS!!
The Supreme Court has slammed the Andhra Pradesh government over the Tirupati laddoo issue, stating, "Keep God out of politics."
SC asked the AP government, "The lab report was unclear. Without proof that adulterated ghee was used in making the laddoos, why did you rush to the press? When the report was released in July, why are you making statements now?"



తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవిలో ఉండి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. రాజ్యాంగ పదవిలో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండాలి కదా అంటూ నిలదీసింది . కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశంపై రెండో ఒపీనియన్ తీసుకోకుండా ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి వ్యాఖ్యలు చేయడం, ఈ వ్యవహారంలో మీడియాకు వెళ్లాల్సిన అవసరం లేదని అభిప్రాయ పడింది. తిరుపతి లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరుగగా.. ఈ విషయంపై ధర్మాసనం మాట్లాడుతూ.. నెయ్యి కల్తీ జరిగినట్టు గుర్తించిన తర్వాత , తయారైన లడ్డూలను టెస్టింగుకు పంపారా, లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసినట్లు ఆధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఇరువాదనలు విన్న కోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరం పెట్టాలని సూచించింది. అయితే ఈ వ్యాఖ్యలపై తాజాగా నటుడు ప్రకాశ్‌రాజ్ ట్విట్టర్ వేదికగా స్పందించాడు. "దేవుడిని రాజకీయాల్లోకి లాగకండి" అంటూ ట్విట్టర్ వేదికగా పోస్ట్ పెట్టాడు. తిరుమల లడ్డూ వివాదం వ్యవహారంలో సినీ నటుడు ప్రకాశ్ రాజ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య డైలాగ్ వార్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు యాక్టర్లు ఎవరి స్టైల్‌లో వాళ్లు పంచ్ వేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నారు.

# 300 కోట్ల క్లబ్‌లో ఎన్టీఆర్ 'దేవర'

ఎన్టీఆర్ కథానాయికుడిగా వచ్చిన దేవర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఫస్ట్ రోజే రూ.172 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.243 కోట్ల వసూళ్లను సాధించింది. అయితే ఆదివారం వీకెండ్‌తో రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిత్రం. ఈ చిత్రం మూడు రోజుల్లో రూ.304 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. చాలా రోజుల తర్వాత తారక్ సోలోగా రావడంతో ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ థియేటర్లకు క్యూ కడుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. యువసుధా ఆర్ట్స్ పతకంపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.




# 700 మంది డ్యాన్సర్లతో పాట ప్రధానాకర్షణగా రష్మిక మందన్న

దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లో కూడా సత్తా చాటుతున్నది కన్నడ సోయగం రష్మిక మందన్న. 'పుష్ప' 'యానిమల్' చిత్రాలతో ఆమె హిందీ బెల్ట్‌లో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ప్రస్తుతం రష్మిక మందన్న చారిత్రక చిత్రం 'ఛావా'లో నటిస్తున్నది. విక్కీ కౌశల్ కథానాయకుడు. ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవిత కథ ఆధారంగా, ఆయన మొఘల్స్‌పై చేసిన అసామాన పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. లక్ష్మణ్ ఊటేకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో రూపొందిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలోని ఓ పాటను 700 మంది డ్యాన్సర్లతో తెరకెక్కించబోతున్నారని తెలిసింది. శంభాజీ మహారాజ్ పట్టాభిషిక్తుడయ్యే సందర్భంలో వచ్చే ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. 16వ శతాబ్దం నాటి సంగీత వాయిద్యాలతో మరాఠీ జానపద శైలిలో ఏ.ఆర్.రెహమన్ ట్యూన్ సిద్ధం చేశారని తెలిసింది. మహారాష్ట్రలోని రాయ్‌ఘడ్ కోటలో ఈ పాటను చిత్రీకరించబోతున్నారు. 700 మంది డ్యాన్సర్లు, 1000 మందికిపైగా జూనియర్ ఆర్టిస్టులతో ఈ పాటను కన్నులపండువగా తీర్చిదిద్దబోతున్నామని దర్శకుడు లక్ష్మణ్ ఊటేకర్ చెప్పారు. ఇందులో కథానాయిక రష్మిక మందన్న నృత్యాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని అన్నారు. శివాజీ సావంత్ రాసిన 'ఛావా' నవల ఆధారంగా అదే పేరుతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురానుంది.



# లెజెండరీ హీరోయిన్‌తో తృప్తి డిమ్రి సినిమా

యానిమల్ సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ డమ్ సంపాదించింది ఉత్తారఖండ్ భామ తృప్తి డిమ్రి హాట్ హాట్‌గా అందాలు ఆరబోస్తూ టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచింది. ఇటీవలే బ్యాడ్ న్యూజ్ సినిమాతో మరో హిట్‌ను ఖాతాలో వేసుకుంది. బడా దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయిన ఈ ముద్దుగుమ్మ మరో భారీ ప్రాజెక్ట్‌కు సంతకం చేసిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.యానిమల్ బ్యూటీ బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మాధురీ దీక్షిత్ తో సినిమా చేసేందుకు సైన్ చేసిందని బీ టౌన్ సర్కిల్ సమాచారం. ఈ చిత్రాన్ని జల్సా అండ్ తుమ్హారీ సులు ఫేం విక్రమ్ మల్హోత్రా డైరెక్ట్ చేయబోతున్నాడు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రంలో మాధురీ దీక్షిత్ తృప్తి డిమ్రి తల్లి పాత్రలో కనిపించనుందట. ఈ ఏడాది చివరలో షూటింగ్ షురూ కానుండగా.. 2025 వేసవి కానుగా విడుదలకు ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి వరుస సినిమా సక్సెస్‌లతో జోష్ మీదున్న యానిమల్ భామ ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ అభిమానులు, ఫాలోవర్లు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది.





# శారీలో శ్రద్దాశ్రీనాథ్ మెరుపులు.

109 నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఎన్‌బీకే 109 . బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ టైటిల్‌ను దసరా కానుకగా ప్రకటించబోతున్నారని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దాశ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నా. తాజాగా శ్రద్దాశ్రీనాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ లుక్ విడుదల చేశారు. ఎరుపు రంగు స్లీవ్‌లెస్ టాప్ మ్యాచింగ్ శారీలో ధగ ధగ మెరిసిపోతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ భామ ఎన్‌బీకే 109లో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నది సస్పెన్స్ నెలకొంది. ఇప్పటికే షేర్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మాన్‌స్టర్‌గా కనిపిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఈ మూవీ గ్లింప్స్‌లో దేవుడు చాలా మంచోడయ్యా.. దుర్మార్గులకు కూడా వరాలిస్తాడు. వీళ్ల అంతు చూడాలంటే కావాల్సింది. జాలి, దయ కరుణ ఇలాంటి పదాలకు అర్థమే తెలియని అసురుడు అంటూ సాగుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఎన్‌బీకే 109లో ఊర్వశి రౌటేలా పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో కలర్ ఫొటో ఫేం చాందినీ చౌదరి కీ రోల్ పోషిస్తోంది.

# దసరా లోపే.. నియామక పత్రాలు




హైదరాబాద్,నేటిధాత్రి:
అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ పక్రియ నియామక పక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857
టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిందని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.



## పేదల బతుకులు ముఖ్యమా..?
# సుందరీకరణ ముఖ్యమా?

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు అతీగతీ లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. 1.5 లక్షల కోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని.. దీనికోసం 25 వేల ఇండ్లు కూల్చేందుకు సిద్దమయ్యారని అన్నారు. ఆటో క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆటో కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మికులకు ఖాకీ యూనిఫాంలను హరీశ్‌రావు అందజేశారు.
అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా అక్కడ నివసిస్తున్న ప్రజల ఇండ్లు కూల్చేస్తుండటంతో ప్రజలు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి గుండె కరగడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేల కుటుంబాలను ఆగం చేస్తున్నదని మండిపడ్డారు. పేదల బతుకు ముఖ్యమా? సుందరీకరణ ముఖ్యమా అని ప్రశ్నించారు. సీఎం నిర్ణయంతో లక్షల మంది రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.
హైడ్రా పేరిట చేస్తున్న డ్రామాలను ఆపేయాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు హితవు పలికారు. రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప నిర్మించడం రాదని ఎద్దేవా చేశారు. మూసీని సుందరీకరిస్తే ఎవరి బతుకులు బాగుపడతాయని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణ, హైడ్రా కాదు.. ముందు గ్రామాల్లో అభివృద్ధి చూడాలని హితవు పలికారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 56 మంది ఆటో కార్మికులు చనిపోతే ఒక్క కుటుంబాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పరామర్శించలేదని హరీశ్ రావు అన్నారు. ఒక్క కుటుంబాన్ని కూడా ఆదుకోలేదని పేర్కొన్నారు. ఎన్నికల ముందు చెప్పిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటివరకు ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని అన్నారు. రైతుబంధు ఏమైంది? కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఏమైంది? నిరుద్యోగ భృతి ఏమైంది? అని ప్రశ్నించారు. రుణమాఫీ సంగతేంటని నిలదీశారు. సగం మందికి కూడా రుణమాఫీ కాలేదు.. కానీ అందరికీ రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.
సిద్దిపేట ఆటో సొసైటీ దేశానికే ఆదర్శమని హరీశ్‌రావు కొనియాడారు. ఈ సొసైటీ కింద ఆటో డ్రైవర్లకు 2 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తున్నామని.. ఆర్థిక అవసరాలు ఉన్న వారికి తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు సొసైటీ కింద రూ. 2.10 కోట్ల రుణాలను ఇచ్చామని తెలిపారు. 26 మంది ఆటో కార్మికులు చనిపోతే వారి కుటుంబాలకు 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చామని పేర్కొన్నారు. మద్యం, గుట్కా అలవాట్లను మానుకోవాలని, కుటుంబాలను బాగా చూసుకోవాలని ఆటో డ్రైవర్లకు హరీశ్‌రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి మరీ ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగే విధంగా కొట్లాడతానని తెలిపారు. సిద్దిపేట ఆటో కార్మికుల కోసం పెట్రోల్ బంక్ మంజూరు చేయిస్తానని చెప్పారు.




# మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్

హైదరాబాద్,నేటిధాత్రి:
మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్ధరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామి గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామి గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ. 40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ. 40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ. 1.50లక్షలకోట్లు ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నానన్నారు. మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళ్లు పని చేశాను. కూల్చాల్సి వస్తే.. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీస్‌ను. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్ఎంసీ పర్మిషన్‌లు ఇస్తదో.. ఆ జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఇక్కడి నుంచే మొదలిపెట్టాలి. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే.. కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. మొన్న గణపతి బొప్ప మోరియా అనుకుంటా వెల్లారు. అక్కడికి రాంగనే కేసీఆర్ గుర్తుకు వచ్చిండు.. కేసీఆర్ పాటలు పెట్టంగనే ముఖ్యమంత్రికి ఇరిటేషన్ వస్తున్నది. మూసీ బాధితుల ఆక్రందనలు చేస్తున్నా.. ఇబ్బంది పడుతుంటే.. నిన్న మొన్నటి వరకు డైలాగ్‌లు కొట్టిన మీ అధినాయకులు ఎక్కడా? మీ రాహుల్ గాంధీ యేడీ? మీ ప్రియాంక గాంధీ ఎక్కడ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఒక పంటకు 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు. పరిశ్రమలకు 10శాతం నీళ్ల వస్తాయి. హైదరాబాద్ మహానగరంతో పాటు వేలాది గ్రామాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్టు.
హైదరాబాద్ నెత్తిమీద శాశ్వతంగా ఒక కుండపెట్టినట్టే కరువు తీర్చే కల్పతురువు కాళేశ్వరం. కాళేశ్వరం కట్టం తర్వాత వరిసాగులో భారతదేశంలో తెలంగాణ టాప్. ఇది కాళేశ్వరం పుణ్యం కాదా? రూ. లక్షకోట్ల పెట్టుబడితో ఏం జరిగిందంటే.. తెలంగాణ వరిసాగులో టాప్‌గా నిలిచింది' అన్నారు. కాళేశ్వరంతో తాగునీటి సమస్య పోయింది. హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రానే రాదు. ఇప్పటికే మూసీ కింద ఉన్న ఆయకట్టు కాకుండా కొత్తగా ఏమన్న వస్తుందా? మూసీ ప్రాజెక్టులో రిజర్వాయర్ ఉన్నదా? పంప్ హౌస్ ఉన్నదా? అండర్‌గ్రౌండ్ టన్నెల్ ఉన్నదా? ఏం లేకున్నా రూ. 1.50లక్షలకోట్లంటే స్కామ్ కాదా? అని తెలిపారు.
థేమ్స్ నదికి కూడా ఖర్చుపెట్టింది దాదాపు రూ. 40వేలకోట్లు. వీటన్నింటికంటే అద్భుతాన్ని ఆవిష్కరిస్తా నంటే.. రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత? రాష్ట్ర ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఎంత? ఎవరి కోసం మూసీ ప్రాజెక్టు చేపడుతున్నవ్ చెప్పాలి. ఇంత వరకు రైతుబంధు దిక్కులేదు. కొత్త హామీలు కాదు.. ఇచ్చిన హామీలు ఏమాయ్యాయంటూ.. పెన్షన్లు ఎగ్గొట్టావంటే చెప్పేటోడు లేడు' కేటీఆర్ మండిపడ్డారు. వంద రోజుల్లో చేస్తామన్న పనులను 300 రోజులు దాటినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. వంద రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని పత్రికల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. మూసీ పరివాహక ప్రజల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తోన్న తీరు సరైంది కాదు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇళ్లకు పట్టాలు వచ్చాయని పలువురు ప్రజలు చెప్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు చెప్తున్నారని పేదలు అడుగుతున్నారు. గతంలో 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. చెరువులకు హద్దులు ఎందుకు గుర్తించలేదన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని అన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు కానీ.. కూల్చుతామని ఎన్నికల ముందు చెప్పారా? సాగరహారం లాంటి ఉద్యమాలు మళ్లీ రావాల్సిన అవసరం ఉంది. ప్రజలు తిరగబడితే మంత్రులు ఊళ్లల్లో కూడా తిరగలేరు. పేద ప్రజల ఇళ్లను ఇలా కూల్చేస్తూ ఉంటే మేం చూస్తూ ఊరుకోం. ఇకపై బుల్డోజర్లకు భారాస నేతలు అడ్డుగా ఉంటారని కేటీఆర్ హెచ్చరించారు.

# క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలి




హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టనున్న ప్రక్రియను సమర్థంగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఒక వేళ పూర్తిగా పట్టణ/ నగర నియోజకవర్గమైతే రెండు వార్డులు/ డివిజన్లు, పూర్తిగా గ్రామీణ నియోజకవర్గమైతే రెండు గ్రామాల్లో మొత్తంగా 238 ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలని అన్నారు. వార్డులు/ డివిజన్లలో జనాభా ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పరిశీలన బృందాల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు.
తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించి రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు, సేకరించే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్న గ్రామాలు, వార్డులు/ డివిజన్ల ఎంపిక పూర్తయిందని అధికారులు వివరించారు. పైలట్ ప్రాజెక్టును ఎన్ని రోజుల పాటు చేపడతారని సీఎం ప్రశ్నించగా.. అక్టోబరు 3వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు 5 రోజుల పాటు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అంతా సమ్మతిస్తే కుటుంబం ఫొటో తీయాలని, అదో అప్షనల్‌గా ఉండాలని అన్నారు. కుటుంబం సమ్మతి లేకుంటే ఆ ఫొటో తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనకు సంబంధించి ఉమ్మడి జిల్లాలకు ఉన్న నోడల్ అధికారులు కలెక్టర్లకు మార్గనిర్దేశం చేయాలని.. అప్పుడే పకడ్బందీగా కార్యక్రమం కొనసాగుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.
ప్రభుత్వం వద్దనున్న రేషన్ కార్డు, పింఛను–స్వయం సహాయక సంఘాలు, రైతు భరోసా, రుణమాఫీ, బీమా, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు తదితర డేటాల ఆధారంగా ఇప్పటికే కుటుంబాల గుర్తింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తయిందని, పైలట్ ప్రాజెక్టులో దానిని నిర్ధారించుకోవడంతో పాటు కొత్త సభ్యులను జత చేయడం, మృతి చెందిన వారిని తొలగించడం చేస్తామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు, మార్పులు చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వవద్దని హెచ్చరించారు. పైలెట్ ప్రాజెక్టుతో బయటకు వచ్చిన సానుకూలతలు, ఎదురైన ఇబ్బందులతో నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ నివేదికపై చర్చించి లోపాలను పరిహరించిన అనంతర పూర్తి స్థాయి క్షేత్ర స్థాయి పరిశీలన చేపడదామని ముఖ్యమంత్రి తెలిపారు.



# అమ్మవారి సేవలో పాత్రులమౌవుతాం

హైదరాబాద్,నేటిధాత్రి:
అక్టోబర్ 3తేదీ నుండి 12వ తేది వరకు జరిగే శ్రీ ఓరుగల్లు భద్రకాళీ మాత శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా వేలాదిమంది భక్తులు వీక్షించే అమ్మవారి హంసవాహన సేవ తెప్పోత్సవ కార్యక్రమ శాశ్వత దాత అయినా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించి అమ్మవారి సేవలో పాల్గొనాలని కోరిన శ్రీ భద్రకాళి దేవస్థానం వేద పండితులు అరవింద్ శర్మ. దత్తు శర్మ. అనంతరం అమ్మవారి వేద ఆశీర్వచనంతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా అమ్మవారి హంస వాహనాన్ని రకరకాల విద్యుత్ కాంతులతో వివిధ రకాల పుష్పములచే సర్వాంగ సుందరంగా అలంకరించి తెప్పోత్సవ సేవా కార్యక్రమంలో మా కుటుంబ సభ్యులమందరం పాల్గొని అమ్మవారి సేవలో పాత్రులమౌవుతామని వేద పండితులకు చెప్పడం జరిగింది.
శ్రీ శృంగేరి శంకర మఠం వారి ఆహ్వానం
ఆటోనగర్ రోడ్ శ్రీనివాస కాలనీ, శ్రీ శృంగేరి శంకర మఠం శ్రీ శారద దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి, అనంతరం అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు...

# శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి

హైదరాబాద్,నేటిధాత్రి:
హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని అడిగింది. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని గుర్తు చేసింది. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించింది. గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా? అని అడిగింది. చట్టప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది. రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్లొద్దు. ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురి చేస్తారా? అని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించింది. కూల్చివేతకు యంత్రాలు, సిబ్బందిని కోరడంతో సమకూర్చామని బదులివ్వగా.. చార్మినార్ కూల్చివేతకు తహసీల్దార్ యంత్రాలు, సిబ్బంది అడిగితే ఇస్తారా? అని హైకోర్టు ప్రశ్నించింది. హైడ్రా ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది? పొలిటికల్ బాస్‌లను సంతృప్తిపరిచేందుకు, పై అధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పని చేయొద్దు. చనిపోయే వ్యక్తిని కూడా చివరి కోరిక అడుగుతారు కదా? ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా? అధికారులు చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారు.. జాగ్రత్త అంటూ హెచ్చరించింది. మూసీపై కూడా 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కదా? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా? హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. పనితీరే అభ్యంతరకరం. అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికరం. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధరించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారని హైకోర్టు ప్రశ్నించింది. విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది. ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు న్యాయమూర్తి ప్రశ్నించారు. అమీన్‌పూర్‌పైనే మాట్లాడాలని, కావూరిహిల్స్ గురించి అడగలేదంటూ కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని.. జంప్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకున్నామన్నా రంగనాథ్ వివరణపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఎమ్మార్వో అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. కూల్చివేతలు తప్ప వేరే పాలసి లేదని, ఇది ప్రజల అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోర్టులను ఎంతో గౌరవిస్తున్నామని న్యాయమూర్తికి రంగనాథ్ తెలిపారు. మూసీపై కూడా 20 లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని న్యాయమూర్తి వెల్లడించారు. ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయం లేదని చెప్పారు. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచామన్నారు.
అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా అన్నారు. హైడ్రా ఏర్పాటు అభినందనీయమేనని, పనితీరే అభ్యంతరకమన్నారు. అమీన్‌పూర్ ఎమ్మార్వో, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికమరని చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారన్నారు. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదన్నారు.

# దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా బీఆరెఎస్ నేతలు



హైదరాబాద్,నేటిధాత్రి:
భారాస నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు అన్యాయం చేస్తున్నామని దుమ్మెత్తి పోస్తున్న భారాస నేతలు.. అప్పట్లో రైతులకు బేడీలు వేసి తీసుకెళ్లలేదా? అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదన్నారు. మూసీ పరివాహకంలో ఏ ఒక్క పేదకు అన్యాయం జరగదని అన్నారు. అన్ని పార్టీల ఎన్నికల అజెండాలో మూసీ ప్రక్షాళన ఉంది. మూసీ పరివాహకంలో ఇప్పటివరకు ఒక్క పేదవాడి ఇల్లు కూడా కూల్చలేదు. నది పక్కనున్న వ్యర్థాలను మాత్రమే తొలగించాం. దేశంలోనే అత్యంత కలుషితమైన నదిగా మూసీ నదికి పేరుంది. గడిచిన పదేళ్లలో 1500 చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఎక్కువశాతం చెరువులను భారాస నేతలే కబ్జా చేశారు. అరగంట వాన పడితే హైదరాబాద్ పరిస్థితి దారుణంగా తయారవుతోంది. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నల్ల చట్టాలు తీసుకొచ్చి ఎంత మంది రైతులను పొట్టన పెట్టుకుందో అందరికీ తెలుసని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అలాంటి బిజెపి నేతలు రైతుల గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వారికి రైతుల గురించి ఏం తెలుసున్నారు. ఇంతకన్నా దారుణం లేదన్నారు.

# హైడ్రా బాధితులంతా తెలంగాణ పేదలే

## సీఎం రేవంత్‌పై ముందు కేసులు పెట్టాలి

## బీఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ విమర్శలు



హైదరాబాద్,నేటిధాత్రి:
మూసీ–హైడ్రా వ్యవహారంలో నిజమైన బాధితులు తెలంగాణ పేద ప్రజలు అని.. అసలు నిందితుడు సీఎం రేవంత్ రెడ్డి అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మూసీ పేరుతో లూటీకి ప్లాన్ చేసి.. అడుగడుగునా జుగుప్సాకరమైన భాష వాడిన సీఎం రేవంత్ రెడ్డిపై ముందు కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులను సీఎం ఇంటి మీదకు పంపించండి.. పేదల ఇళ్లకు కాదని తెలంగాణ పోలీసులకు సూచించారు. హైడ్రా వ్యవహారంతో నష్టపోయిన బాధితులు
సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వీడియోలను షేర్ చేశారనే ఆరోపణలతో కల్వకుర్తి మండలం కడ్తాలలో బీఆర్ఎస్ కార్యకర్త నరేశ్‌ను అరెస్టు చేయడంపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రికి రాత్రి పోలీసులను కడ్తాలకు పంపి నరేశ్‌ను అరెస్టు చేసి కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని ఆయన తెలిపారు. నరేశ్‌తో పాటు అతని మిత్రులకు చెందిన 4 ఫోన్లను అక్రమంగా గుంజుకున్నారని మండిపడ్డారు. బీఎన్ఎస్ఎస్ 35(3) యాక్ట్ ప్రకారం నరేశ్‌ను బెయిల్‌పై రిలీజ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ ఇంకా విడుదల చేయట్లేదని అన్నారు. అందుకే పోలీస్ స్టేషన్‌కు వచ్చామని వివరించారు. నరేశ్ ఒక్కడినే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎంతోమంది పేద ప్రజలపై రాత్రికి రాత్రే కేసులు పెట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఇంకా ఎన్ని రోజులు, ఎంతమంది ప్రజలను ఇట్ల సతాయిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించే 66 ఐటీ యాక్ట్ చెల్లదని ముంబై హైకోర్టు చెప్పిన తర్వాత కూడా ఇంకా జ్ఞానోదయం కాలేదా అని మండిపడ్డారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999